

కుమారపురంలో దాహం కేకలు

తాగునీటికి ఇబ్బంది పడుతున్న గ్రామస్థులు

- మెయిన్ పైప్‌లైన్‌కు రొయ్యల చెరువుల యాజమాన్యాలు అక్రమ కనెక్షన్లు
- గ్రామంలో కొళాయిలకు బిగించిన మోటార్లు తొలగించాలని మహిళల డిమాండ్

- వార్త 7వ పేజీలో..

పంచాయతీలకు పవర్ కట్!

విద్యుత్ బకాయిలు చెల్లించాలని ఈపీడీసీఎల్ ఇటీవల నోటీసులు జారీ

- స్పందించని కార్యాలయాలకు విద్యుత్ సరఫరా నిలిపివేత
- సర్పంచుల తీవ్ర అభ్యంతరం
- మరికొంత గడువు ఇచ్చిన తరువాత చర్యలు తీసుకోవలసిందని ఆవేదన

(అనకాపల్లి- ఆంధ్రజ్యోతి)

జిల్లాలోని పలు పంచాయతీల కార్యాలయాలకు తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్) అధికారులు విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. విద్యుత్ బకాయిలు చెల్లించాలని ఇటీవల నోటీసులు ఇచ్చిన అధికారులు గడువు ముగిసినా స్పందించని కార్యాలయాల్లో శనివారం విద్యుత్ ఫ్యూజులను తొలగించారు. దీంతో ఆయా కార్యాలయాలు అంధకారంలో ఉన్నాయి.



అనకాపల్లి మండలం సత్యనారాయణపురం పంచాయతీ కార్యాలయానికి విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్న ఈపీడీసీఎల్ అధికారులు

జిల్లాలోని 24 మండలాల పరిధిలో 646 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. 2023 డిసెంబరు నాటికి సుమారు రూ.19 కోట్ల వరకు విద్యుత్ వినియోగ బకాయిలు పేరుకుపోయాయి. దీంతో బకాయిలు చెల్లించాలని ఈపీడీసీఎల్ అధికారులు ఇటీవల జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలకు నోటీసులు జారీ చేశారు. ఇచ్చిన గడువు లోగా బకాయిలు చెల్లించని గ్రామ పంచాయతీల నుంచి బకాయిల వసూలుకు ప్రత్యేక బృందాలను నియమించారు. కొన్ని పంచాయతీలు సుమారు రూ.2 కోట్ల వరకు చెల్లించాయి. మరికొన్ని పంచాయతీల పాలకమండలి సభ్యులు స్పందించకపోవడంతో శనివారం నుంచి ఆయా కార్యాలయాలకు విద్యుత్ సరఫరా నిలిపివేశారు. అనకాపల్లి, కశింకోట, మునగపాక మండలాల్లో పలు పంచాయతీ కార్యాలయాల విద్యుత్ ఫ్యూజులు తొలగించారు. దీంతో ఆయా కార్యాలయాల్లోనే కాకుండా గ్రామాల్లో అంధకారం అలుముకుంది.



అంధకారంలో ఉన్న కశింకోట మేజర్ పంచాయతీ కార్యాలయం

మరికొంత గడువు ఇవ్వాలి



పంచాయతీలకు నోటీసులు ఇచ్చామని ఈపీడీసీఎల్ అధికారులు చెబుతున్నా చాలా మందికి ఇవ్వలేదు. గతంలో పంచాయతీలకు ఆర్థిక సంఘం నిధులు సక్రమంగా విడుదల కాకపోవడం వల్ల అనేక ఇబ్బందులు పడ్డాం. పంచాయతీల పరిధిలో రకరకాల ఖర్చులు సర్పంచుల సొంత పూచీకత్తుపై అప్పులు చేసి పెట్టుబడులు పెట్టాం. ఇప్పుడు విద్యుత్ బిల్లులు చెల్లించడానికి మాకు అభ్యంతరం లేదు. అయితే నోటీసులు అందజేసి, మరికొన్ని రోజులు గడువు ఇస్తే బాగుంటుంది.

- దాడి ఎరుకునాయుడు, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు, చౌడువాడ, కె.కోటపాడు మండలం

బకాయిలు చెల్లించాల్సిందే..

పంచాయతీలు పేరుకుపోయిన విద్యుత్ బకాయిలు చెల్లించాల్సిందే. ఆర్థిక సంఘం నిధులు అందుబాటులో ఉన్న పంచాయతీలకు ఇప్పటికే నోటీసులు అందజేశాం. అయినా చెల్లించడం లేదు. చెల్లించని కార్యాలయాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేసేందుకు కలెక్టర్ నుంచి అనుమతి పొందిన తరువాతే చర్యలు ప్రారంభించాం. కనీసం సగమైనా బిల్లులు చెల్లించాలని కోరుతున్నాం. బిల్లులు చెల్లించే పంచాయతీలకు వెంటనే విద్యుత్ సరఫరా పునరుద్ధరిస్తాం.

- కె.రాజశేఖర్, ఈఈ, నోడల్ అధికారి, ఏపీఈపీడీసీఎల్, అనకాపల్లి

పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్య దూరం

దాదాపు దశాబ్దన్నర కిందట 'బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ స్కీమ్' ప్రారంభం

- ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు కార్పొరేట్, ప్రైవేటు స్కూల్స్‌లో ఉచితంగా చదువుకునే అవకాశం
- విద్యార్థుల తరపున పాఠశాలలకు ఫీజును చెల్లిస్తూ వస్తున్న పాలకులు
- పుస్తకాలు, ఇతర సామగ్రి సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా సమకూరేలా చర్యలు
- గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఉమ్మడి జిల్లాలో 1,632 మందికి అడ్మిషన్లు
- వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత పథకం రద్దు

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

నిరుపేదలైన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందించాలన్న ఉద్దేశంతో గతంలో పాలకులు ప్రవేశపెట్టిన 'బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ స్కీమ్'ను వైసీపీ ప్రభుత్వం అటకెక్కించింది. 'అమ్మఒడి' పథకం కింద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేస్తున్నందున... ఇక ఆ పథకం అవసరం లేదంటూ రద్దు చేసింది. దీంతో ఉమ్మడి విశాఖ జిల్లాలో వందలాది మంది ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన విద్యార్థులు కార్పొరేట్ స్కూల్స్‌లో చదువుకునే అవకాశాన్ని కోల్పోయారు.



'బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ స్కీమ్'లో భాగంగా ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ఒకటి నుంచి పదో తరగతి వరకూ తమకు దగ్గరలోని ప్రైవేటు, కార్పొరేట్ స్కూల్స్‌లో ఉచితంగా చదువుకునే అవకాశాన్ని గత ప్రభుత్వాలు కల్పిస్తూ వచ్చాయి. ఒకటో తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు ఎక్కువ వచ్చినట్టయితే...ఉన్న సీట్లను బట్టి లాటరీ ద్వారా అవకాశం కల్పించేవారు. అలాగే ఐదు, ఎనిమిది తరగతుల్లో ప్రవేశాలకు విద్యార్థులను రాత పరీక్ష ద్వారా ఎంపిక చేసేవారు. ఈ స్కీమ్‌కు ఎంపికైన విద్యార్థులకు ఏడాదికి రెసిడెన్షియల్ అయితే రూ.30 వేలు, నాన్ రెసిడెన్షియల్ అయితే రూ.20 వేలు చొప్పున ఫీజులను ప్రభుత్వమే చెల్లించేది. అలాగే, సాంఘిక సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో సదరు విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, షూ, యూనిఫామ్, ఇతర అవసరాలను సమకూర్చేది. ప్రభుత్వం చెల్లించే మొత్తాలకు అనుగుణంగా స్కూల్స్‌ను ఎంపిక చేసేవారు.

ఉమ్మడి విశాఖ జిల్లాలో గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో 1,632 మంది విద్యార్థులు ఈ పథకంలో భాగంగా ప్రవేశాలు పొందారు. ఈ స్కీమ్‌ను వైసీపీ వచ్చిన తరువాత రద్దు చేయడంతో పలువురు విద్యార్థులు తల్లిదండ్రులు, దళిత హక్కుల సంక్షేమ సంఘం ప్రతినిధులు హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ పథకాన్ని ప్రస్తుతమున్న విద్యార్థులకు కొనసాగించాలంటూ తీర్పు ఇచ్చింది. దీంతో గత ప్రభుత్వ హయాంలో ప్రవేశాలు పొందిన వారికి మాత్రమే ఈ పథకాన్ని కొనసాగిస్తున్నారు.

నాణ్యమైన విద్య అందించాలని..

ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే ఉద్దేశంతో ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ఫీజుకు ప్రవేశాలు కల్పించేందుకు ముందుకు వచ్చే స్కూల్స్‌లో పిల్లలను చేర్పిస్తారు. ఒక్కో క్లాస్‌లో కనీసం పది మందికి అవకాశం ఇచ్చేలా ఈ పథకాన్ని రూపొందించారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో ఈ పథకాన్ని అమలు చేసేందుకు 30కిపైగా స్కూల్స్‌కు ముందుకు రావడంతో వందలాది మంది విద్యార్థులు చదువుకునే అవకాశం ఏర్పడింది. వైసీపీ ప్రభుత్వం ఈ స్కీమ్‌ను పూర్తిగా నిర్వీర్యం చేయడంతో కొత్తగా అడ్మిషన్లు పొందలేని దుస్థితి ఏర్పడింది. హైకోర్టు ఆదేశాలతో గతంలో చేరిన విద్యార్థులకు మాత్రమే ప్రభుత్వం ఫీజులు చెల్లిస్తోంది. 2008లో ఈ పథకాన్ని ప్రారంభించగా, ఆ తరువాత వచ్చిన ప్రభుత్వాలు కొనసాగించాయి. ఈ స్కీమ్‌ను కొనసాగించడంతో పాటు ఫీజులను మరింత పెంచి ఉంటే జిల్లాలో సుమారు ఐదు వేల మంది విద్యార్థులకు ప్రైవేటు, కార్పొరేట్ స్కూల్స్‌లో చదువుకునే అవకాశం లభించి ఉండేదని విద్యార్థులు తల్లిదండ్రులు పేర్కొంటున్నారు.

పథకాన్ని పునరుద్ధరించాలి



నిరుపేదలైన ఎస్సీ విద్యార్థుల కోసం బెస్ట్ అవైలబుల్ పథకాన్ని తీసుకువచ్చారు. ఈ పథకాన్ని వైసీపీ ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసింది. పోరాటం చేసినా పునరుద్ధరించ లేదు. ఉన్న వారికి కూడా ఆపేస్తామంటే కోర్టుకు వెళ్లాం. గతంలో చేరిన విద్యార్థులకు మాత్రమే ఈ పథకాన్ని కొనసాగిస్తున్నారు. అమ్మఒడి పేరుతో ఇచ్చే మొత్తానికి మరింత చేర్చి ప్రైవేటు, కార్పొరేట్ స్కూళ్లలో నిరుపేదలైన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థులు ఉచితంగా చదువుకునే అవకాశాన్ని కల్పించాలి. ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. అమ్మఒడి పథకంలో భాగంగా ఇచ్చే మొత్తంతో కార్పొరేట్ స్కూళ్లలో చదువుకునే అవకాశం దక్కుతుందా?...ఈ విషయాన్ని ప్రభుత్వ పెద్దలే ఆలోచించాలి. ఈ పథకాన్ని పునరుద్ధరించిన వారిని గుర్తుంచుకుంటాం.

- చింతాడ జోగారావు, దళిత హక్కుల సంఘం రాష్ట్ర ప్రెసిడెంట్

ఐపీఎల్ సమరం



నేడే చెన్నై సూపర్‌కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య మ్యాచ్

- ముస్తాబైన పీఎం పాలెం స్టేడియం
- వరుస విజయాలతో ఊపుమీద ఉన్న సీఎస్‌కే
- హోంగ్రౌండ్‌లో తొలి విజయంపై కన్నేసిన డీసీ
- ధోనీ క్రేజ్ - హాట్‌కేకుల్లా అమ్ముడైన టికెట్లు

విశాఖపట్నం (స్పోర్ట్స్), మార్చి 30:

చెన్నై సూపర్‌కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య ఆదివారం జరిగే ఐపీఎల్ మ్యాచ్‌కు పోతినమల్లయ్యపాలెంలోని ఏసీఏ-వీడీసీఏ స్టేడియం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. ఈ సీజన్‌లో తొలి రెండు మ్యాచ్‌లలో విజయం సాధించి మంచి ఊపుమీదున్న చెన్నై సూపర్‌కింగ్స్ ఉత్సాహంగా బరిలోకి దిగుతోంది. మరోవైపు తొలి రెండు మ్యాచ్‌లలో ఓటమి చెందిన ఢిల్లీ క్యాపిటల్స్ తమ హోమ్ గ్రౌండ్‌లోనైనా విజయం సాధించాలని పట్టుదలతో ఉంది.

ధోనీ క్రేజ్

ఈ సీజన్‌లో ఇప్పటివరకూ జరిగిన రెండు మ్యాచ్‌లలో ధోనీ బ్యాటింగ్ చేయలేదు. కేవలం ... మిగతా 8వ పేజీలో

రోడ్డు ప్రమాదంలో 11 మందికి గాయాలు

అనకాపల్లి టౌన్, మార్చి 30:

స్థానిక నరసింగరావుపేటలో శనివారం ఆటోను కారు ఢీకొనడంతో 11 మందికి గాయాలయ్యాయి. భీమునిగుమ్మం జంక్షన్ నుంచి వలంటీర్లు దిబ్బిడి బుచ్చియ్యపేటలోని శుభకార్యానికి ఆటోలో బయలుదేరారు. ఆటో నరసింగరావుపేట నుంచి మెయిన్‌రోడ్డుకు వస్తుండగా ఎదురుగా వస్తున్న కారు ఢీకొంది. దీంతో ఆటోలో ఉన్న 11 మంది గాయపడ్డారు. వీరిని స్థానిక ఎన్టీఆర్ వైద్యాలయానికి తరలించి వైద్యసేవలందించినట్టు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. గాయపడిన వారిలో ఆటో డ్రైవర్ ఎల్.సత్తిబాబు, ఎం.దుర్గాదేవి, పి.సుభాషిణి, సీహెచ్.స్వాతి, కె.వినయకుమారి, బి.ఉమా, బి.చంద్ర, కె.వాణిశ్రీ, ఎం.చంద్రకళ, ఎం.జయ, బి.వెంకటలక్ష్మి ఉన్నారు. వీరిలో డ్రైవర్ సత్తిబాబు, దుర్గాదేవి, సుభాషిణి, స్వాతిలకు బలమైన గాయాలయ్యాయి. ఎవరికి ఎటువంటి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. ఈ మేరకు ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రంజాన్ వేళలు

ఇఫ్తార్ (ఆది)	6.13
సహరి (సోమ)	4.38

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు.
9985411639
ఆంధ్రజ్యోతి దినపత్రిక చందాదారులుగా చేరాలన్నా పత్రిక సరఫరాలో ఎలాంటి సమస్యలు ఉన్నా
9985411029
కు సంప్రదించగలరు.

రైతు బజారు ఏర్పాటయ్యేనా?

అనకాపల్లికి నాలుగేళ్ల క్రితం మంజూరు

- ఇప్పటికీ ప్రజలకు అందుబాటులోకి రాని వైనం
- ప్రస్తుతం గాంధీ మార్కెట్ రోడ్డులో కూరగాయల స్టాళ్లతో ట్రాఫిక్ ఇబ్బందులు

అనకాపల్లి టౌన్, మార్చి 30:

అనకాపల్లికి రైతు బజారు మంజూరై నాలుగేళ్లు అయినా ప్రజలకు ఇప్పటి వరకు అందుబాటులోకి రాలేదు. ప్రజాప్రతినిధులు, అధికారుల నిర్లక్ష్యం వల్ల ఇది కార్యరూపం దాల్చలేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీని వల్ల దళారులకు కూరగాయలు అమ్ముకుని రైతులు, బయట అధిక ధరలకు కొనుక్కొని వినియోగదారులు నష్టపోతున్నారు. దీనికి తోడు ప్రస్తుతం గాంధీ మార్కెట్ రోడ్డులో కూరగాయల వ్యాపారం సాగుతుండడంతో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి.



రైతు బజారు ఏర్పాటు చేయాలని భావిస్తున్న మార్కెట్ యార్డు ఆవరణ



ప్రస్తుతం గాంధీ మార్కెట్ రోడ్డులో కొనసాగుతున్న కూరగాయల దుకాణాలు

అనకాపల్లిలోని గాంధీ మార్కెట్‌కు నిత్యం అనకాపల్లి, కశింకోట, మునగపాక, అచ్యుతాపురం, రాంబిల్లి తదితర మండలాల నుంచి రైతులు కూరగాయలను తీసుకువచ్చి అమ్మకాలు సాగిస్తుంటారు. స్థానిక వ్యాపారులు నిర్ధారించిన ధరలకే అమ్ముకోవాల్సిన పరిస్థితి నెలకొంది. మరో వైపు వినియోగదారులు అధిక ధరలకు వ్యాపారుల నుంచి కూరగాయలను కొనుగోలు చేస్తున్నారు. రైతు బజారు ఏర్పాటు అయితే రైతులు నేరుగా వినియోగదారులకు కూరగాయలను అమ్ముకోవచ్చు. దీని వల్ల రైతులకు గిట్టుబాటు ధరలు లభించడంతో పాటు వినియోగదారులకు మార్కెట్‌లో కన్నా తక్కువ రేటుకు కూరగాయలు అందుబాటులో ఉంటాయి. ఈ క్రమంలో అనకాపల్లిలో రైతు బజారు ఏర్పాటు చేయాలని ఈ ప్రాంతంలో కూరగాయ పంటలు సాగు చేసే రైతులతో పాటు పట్టణానికి చెందిన వినియోగదారులు చాలా కాలం నుంచి డిమాండ్ చేస్తున్నారు. ఎట్టకేలకు గత టీడీపీ ప్రభుత్వ హయాంలో రైతు బజారు ఏర్పాటుకు కదలిక వచ్చింది. డీసీఎంఎస్ ... మిగతా 8వ పేజీలో

ప్రాణం ఉన్నంత వరకు టీడీపీలోనే...

- పార్టీ మారే ప్రసక్తే లేదు
- ఆత్మీయ సమావేశంలో మాజీ మంత్రి బండారు వెల్లడి

-7లో

यूनियन बैंक Union Bank of India
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అసెట్ రికవరీ బ్రాంచి
డోర్ నెం. 26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం - 530001,
ఫోన్ : 0891-2537792/82, మొబైల్ : 93245 17291, ఇ-మెయిల్ : ubin0817295@unionbankofindia.bank

చరాస్థుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8 (6) నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ & రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం ప్రకటన.
సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు / హామీదారులు చెల్లించవలసిన బకాయి మొత్తమును రాబట్టుకొనుటకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన / చార్జ్ చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది. 16-04-2024న "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" అనే ప్రాతిపదికన విక్రయించబడునని సాధారణ ప్రజానీకానికి, ఋణగ్రహీత / హామీదారులకు తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తుల రిజర్వు ధర మరియు బయానా దిగువ వివరించబడినవి.

ఇ-వేలం తేది & సమయం : 16-04-2024, మ॥ 12.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల వరకు
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 10 ని॥ల అపరిమిత పొడిగింపుతో)

(1) ఋణగ్రహీత (లు) / కో-అప్లికెంట్స్/ తనఖాదారు (లు) / హామీదారు(లు) / కో-ఆబ్లిగెంట్లు (లు) : (1) మెసర్స్ శ్రీజ మెటల్ శాండ్ ఎల్ఎల్‌పి, 15-7-8, బాలాజీ కాస్టల్, ఫ్లాట్ నెం. 503, 5వ అంతస్తు, ఎయు ఉమెన్స్ హాస్టల్ ఎదురుగా, జిల్లా పరిషత్ జంక్షన్, కృష్ణానగర్, విశాఖపట్నం-530002. (2) శ్రీ పిల్లా వెంకట రమణబాబు, తండ్రి సూర్య జనార్ధనరావు, డోర్ నెం. 15-12-34/1, నిదానం దొడ్డి, గవరపాలెం, అనకాపల్లి-531002 (డిజిగ్నేటెడ్ పార్టనర్) (3) శ్రీ పిల్లా సూర్య జనార్ధనరావు, తండ్రి లేటు పడమటయ్య నాయుడు, డోర్ నెం. 15-12-34/2, నిదానం దొడ్డి, గవరపాలెం, అనకాపల్లి-531002 (పార్టనర్) (4) శ్రీ పిల్లా వీర శివకిషోర్, తండ్రి సూర్య జనార్ధనరావు, డోర్ నెం. 15-12-34/2, నిదానం దొడ్డి, గవరపాలెం, అనకాపల్లి-531002 (పార్టనర్), (5) శ్రీమతి కర్రి లలిత శివజ్యోతి, భర్త అప్పారావు, ఫ్లాట్ నెం. 310, శోభ పావని అపార్టమెంట్స్, 1-9-1114 నుండి 1117, దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ ఎదురుగా, విద్యానగర్, హైదరాబాద్-500044 (పార్టనర్) (6) శ్రీమతి పిల్లా పద్మ పైడిరాజు, భర్త జయకృష్ణ, డోర్ నెం. 11-4-7/4, దసపల్లా ఎగ్జిక్యూటివ్ కోర్టు ఎదురుగా, వాల్తేర్ మెయిన్ రోడ్, విశాఖపట్నం (పార్టనర్) (7) శ్రీమతి పిల్లా రామ లక్ష్మి, భర్త పిల్లా వెంకటరమణబాబు, డోర్ నెం. 15-12-34/1, నిదానం దొడ్డి, గవరపాలెం, అనకాపల్లి-531002

తేది.29-02-2024 నాటికి చెల్లించ వలసిన బకాయి రూ॥ 15,09,91,919.40పై॥ (అక్షరములా పదిహేను కోట్ల తొమ్మిది లక్షల తొంభై ఒక్క వేల తొమ్మిది వందల పందొమ్మిది రూపాయల నలభై పైసలు మాత్రమే)తదుపరి వడ్డీ ఖర్చు మరియు ఛార్జీలు

చరాస్థి వివరములు :

S.No.	Description of items & Purpose	Quantity in MT/No's
1	Rock Breaker Assy (HSN 8431) Part No. JSB81	2 Nos
2.	MMR Make Model Quarry Drill Master RD-4 a)FD-4 Hammer-1 No. b)4 ½ dia button bits-2 Nos c)Drill Tube 3 mtr long-3 Nos d)Drill Tube 2mtrs long-1 No e)Hose pipe-30 mtrs with end fittings f)Spanner set and toolbox with accessories	1 lot
3.	CPS-450-200 port. Air Compressor coupled with Leyland Engine Model ALUWo6DTi	
4.	Nordberg Nordwheeler three stage mobile crushing & Screening Plant model NW 106 1.Primary Mobile Crushing Unit (NW106) consisting of: a) TK 11-42-2V Vibrating Feeder within built scalp deck & Frequency Convertor b) Feed Hopper-9, cubic meter capacity c) Jaw Crusher model C106 with Squirrel cage Electric Motor of 110 KW d) GSB conveyor 18m length	 1 No. 1 No. 1 No. 1 No.
	2. Secondary Mobile Crushing Unit NW220 GPD consisting of: a). DS1855 IV Deck vibrating Screen b). Cone Crusher model GP220 Extra Coarse with Squirrel Cage Electric motor of 200 kw c). Conveyors & Structures for above Crushing Plant	 1 No. 1 No. 1 No.
	3. Tertiary Mobile crushing Unit NW7150C consisting of: a). CVB 1855 IV Deck Vibrating Screen b). Barmac Vertical Shaft Impactror model B7150E with Squirrel cage Electric motor of 150*2No c) Conveyors & structures for above Crushing Plant d). Surge Bin Hoppers of 20m3 volume, Feeders VMO 20/10 with variable Frequency Drive (2 sets) e). metal Detector f). Electrical, Control panels, Independent Transportation Units for above Primary, Secondary & Tertiary Crushers etc.	 1No. 1No. 1No. 2No. 1No. 1No.
5	Electric Equipment: a). 1000 KVA, 11/433V, OLTC b). 11 KVA Line Material c). Supply of 11 KV .0 PCVCB, Supply of control relay panel, 24V DC Battery Charger d). Basic Assembely Feeder VMO017.5*8, Electric Cables, Complete Set Hardware e). 3.5 Core Aluminum Armoured Cable	
6	Lorry Weigh Bridge Capacity: 1,00,000 Kg. Platform Size: 18*3 M, Pit-Mounted Model	
7.	Electrical Horizontal Hummer Screen Equipment's	1 No
8.	Supply and erection of AAC Cable of 6km line, Bay Extension (33/11KV Sub Station) and MIS	1 No
9.	Steel Supporting Structure/Cables	

రిజర్వుధర : రూ॥ 5,81,85,000/- ధరావత్తు : రూ॥ 58,18,500/- బిడ్ ఇంక్రిమెంట్ : రూ॥ 6,00,000/-
వేలం సమయం : మ॥ 12గం॥ల నుండి సా॥ 5గం॥ల వరకు సంప్రదించవలసిన బ్రాంచి అధికారి ఫోన్ నెం. : 8950590660

బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్థిపై ఎటువంటి తాకట్టు ఋణభారాలు లేవు.
1) ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ : www.mstcecommerce.com
2) రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp క్లిక్ చేయండి.
3) ఇ-వేలం అమ్మకం నియమ నిబంధనలు బ్యాంకు వారి వెబ్‌సైట్ : www.unionbankofindia.co.in లో లభిస్తాయి.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) రూల్ 9(1) రూల్ 6(2) క్రింద చట్టబద్ధ 15 రోజుల అమ్మకం ప్రకటన
పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించడం గురించి సదరు లోన్ యొక్క ఋణగ్రహీత /లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) /రూల్ 9(1)/ రూల్ 6(2) క్రింద ప్రకటనగా కూడా ఇది పరిశీలించబడును.

తేది.: 21-03-2024
ప్రదేశం : విశాఖపట్నం
అధీకృత అధికారి & ఛీఫ్ మేనేజర్
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచి

క్రైం... crime news

లారీ ఢీకొని ఒకరి మృతి

కొత్తూరు, మార్చి 30: అనకాపల్లి మండలం సిరసపల్లి జాతీయ రహదారి వద్ద శనివారం లారీ ఢీకొని ద్విచక్ర వాహనదారుడు మృతి చెందాడు. ఈ సంఘటనకు సంబంధించి అనకాపల్లి రూరల్ ఎస్‌ఐ తేజేశ్వరరావు తెలిపిన వివరాలిలాడు. విశాఖపట్నం జిల్లా సింధియా న్యూకాలనీ, గాంధీ గ్రామానికి చెందిన తంతడి శివకుమార్ (33) అనకాపల్లి నుంచి విశాఖపట్నం వైపు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా వెనుక నుంచి వస్తున్న లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో శివకుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు భార్య తంతడి దేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ తేజేశ్వరరావు చెప్పారు.

బొగ్గు లారీ బీభత్సం ఘటనలో హెడ్ కానిస్టేబుల్ మృతి

లంకెలపాలెం, మార్చి 30: జాతీయ రహదారి లంకెలపాలెం కూడలిలో శుక్రవారం బొగ్గు లారీ బీభత్సంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న హెడ్ కానిస్టేబుల్ డి. శ్రీనివాసరాజు (49) శనివారం మృతి చెందారు. బొగ్గు లారీకి బ్రేకులు ఫెయిలవ్వడంతో సిగ్నల్ లైట్లు వద్ద ఆగి ఉన్న వాహనాలపై నుంచి దూసుకెళ్లిన సంఘటన తెలిసిందే. ఈప్రమాదంలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరాజు తీవ్రంగా గాయపడ్డారు. నగరంలోని ఓప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం ప్రాణాలు విడిచారు. మృతునిది మాకవరపాలెం మండలం నగరం స్వగ్రామం. 1995లో కానిస్టేబుల్‌గా ఉద్యోగంలో చేరారు. అతనికి భార్య రజిని, కుమార్తె అమీ, కుమారుడు అభిరామ్ ఉన్నారు. జిల్లా ఎస్పీ మురళీకృష్ణ మృతదేహాన్ని సందర్శించి, నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఈమేరకు పరవాడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇరు వర్గాలపై కేసులు నమోదు

నర్సీపట్నం, మార్చి 30: మునిసిపాలిటీ పరిధిలోని అయ్యన్న కాలనీలో ఇరు వర్గాల నుంచి వచ్చిన ఫిర్యాదులపై కేసులు నమోదు చేసినట్టు ఎస్‌ఐ సుధాకరరావు తెలిపారు. ఇంటి పన్ను రశీదు, ఆధార్ జెరాక్స్‌లు వేరే వ్యక్తులకు ఎందుకు ఇచ్చారని అడిగినందుకు మునిసిపాలిటీ పరిధిలోని అయ్యన్నకాలనీ వార్డు వలంటీర్ దమయంతి కుటుంబ సభ్యులు తనపై దాడి చేశారని బల్లపాటి సత్య లోవకుమార్ శుక్రవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు తెలిపారు. బల్లపాటి సత్య లోవకుమార్‌కి సంబంధించిన ఇంటి పన్ను రశీదు, ఆధార్ జెరాక్స్ కాపీలు ఎవ్వరికీ ఇవ్వలేదని చెప్పినా తనపై సత్యలోవ కుమార్, అతని కుటుంబ సభ్యులు దాడి చేసి, చంపుతానని బెదిరించారని అయ్యన్న కాలనీకి చెందిన వార్డు వలంటీర్ కూండ్రపు దమయంతి ఇచ్చిన ఫిర్యాదు మేకు కేసు నమోదు చేశామని తెలిపారు.

ఐదుగురు పేకాటరాయుళ్లు అరెస్టు

నర్సీపట్నం, మార్చి 30 : గబ్బాడ గ్రామ శివారులో పేకాట ఆడుతున్న బృందంపై దాడి చేసి రూ.2,860 స్వాధీనం చేసుకొని, ఐదుగురుని అరెస్టు చేసినట్టు రూరల్ ఎస్‌ఐ భీమరాజు తెలిపారు. ఆదేవిధంగా మెట్టపాలెం శివారులో జీడితోటలో డంప్ చేసిన 160 లీటర్ల బెల్లం పులుసు ధ్వంసం చేశామని తెలిపారు.

మర్రిపాలెంలో రూ.3 లక్షలు స్వాధీనం

సబ్బవరం, మార్చి 30: ఎటువంటి ఆధారాలు లేకుండా తరలిస్తున్న రూ.3 లక్షలు నగదును మర్రిపాలెం చెక్‌పోస్టు వద్ద పోలీసులు శనివారం స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సీఐ పిన్నింటి రమణ మాట్లాడుతూ.. సిబ్బందితో కలిసి ఎస్‌ఐ శ్యామలరావు శనివారం చెక్‌పోస్టు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా విజయ నగరానికి చెందిన వ్యక్తి నాగరాజు కుటుంబ సభ్యులతో అన్నవరం సత్య నారాయణస్వామి ఆలయానికి కారులో వెళుతున్నాడన్నారు. అతని కార్లు చెక్ చేయగా రూ.3 లక్షలు నగదు పట్టుబడిందన్నారు. అయితే సరైన ఆధారాలు లేకపోవడంతో సీజ్ చేసి తహసీల్దార్ కోర్టులో పెట్టడం జరిగిందన్నారు. సరైన ఆధారాలు తహసీల్దార్‌కు చూపిస్తే నగదును రిలీజ్ చేస్తారని సీఐ చెప్పారు.

హెచ్చరికలు బేఖాతరు

డిప్యూటీ సీఎంతో అడ్డూరు వలంటీర్లు చెట్టపట్టాల్

చర్యలకు కూటమి నేతల డిమాండ్



నరసాపురం పెట్రోల్ బంకు వద్ద బూడితో వలంటీర్లు

చోడవరం, మార్చి 30: ఎన్నికల ప్రచారంలో పాల్గొన కూడదని ఒక పక్క అధికారులు హెచ్చరిస్తున్నప్పటికీ... వలంటీర్లు మాత్రం బేఖాతరు చేస్తున్నారు. అనకాపల్లి లోక్‌సభ స్థానానికి వైసీపీ అభ్యర్థిగా బరిలో ఉన్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా చోడవరం మండలం నరసాపురం వద్ద కొద్దిసేపు ఆగారు. ఆయన్ను మండలంలోని అడ్డూరు, వెంకన్నపాలెం పంచాయతీలకు చెందిన వైసీపీ నాయకులు కలిసి ఎన్నికల గురించి చర్చించారు. అయితే అడ్డూరు పంచాయతీ నాయకులతో పాటు, ఆ పంచాయతీకి చెందిన పలువురు వలంటీర్లు కూడా డిప్యూటీ సీఎంను కలిసి ఎన్నికల గురించి మాట్లాడడం పలువురిని విస్మయానికి గురిచేసింది. అధికారుల ఆంక్షలను బేఖాతరు చేస్తూ డిప్యూటీ సీఎంను కలిసిన వలంటీర్లపై చర్యలు తీసుకోవాలంటూ టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

ఓటు వేసేందుకు వృద్ధులకు వెసులుబాటు

- దివ్యాంగులకు కూడా..
- ఇంటి వద్దే ఓటుకు మార్గదర్శకాలు
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి



మాట్లాడుతున్న కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి

అనకాపల్లి, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): రానున్న ఎన్నికల్లో దివ్యాంగులు, వృద్ధులు ఓటు హక్కు వినియోగించుకొనేందుకు సౌలభ్యం కల్పిస్తున్నట్టు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి తెలిపారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. 85 సంవత్సరాలు నిండిన వృద్ధులు, పోలింగ్ బూత్‌నకు వచ్చేందుకు వీలుగాకాని దివ్యాంగులు వారి ఇంటివద్దనే ఓటుహక్కు వినియోగించుకొనే సౌకర్యాన్ని వినియోగించుకొనేలా చూడాలన్నారు. ఈ ప్రక్రియకు ముందుగా ఫారం-20లో బీఎల్‌వోల ద్వారా దరఖాస్తు చేసి అనుమతి తీసుకోవాలన్నారు. మొబైల్ యాప్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అయితే ఒకసారి అనుమతి పొందినట్లయితే ఇంటివద్దే ఓటు వేయాల్సి ఉంటుందన్నారు. దివ్యాంగుల సహాయకుల విషయంలో కూడా ఇవే షరతులు వర్తిస్తాయన్నారు. ఈ ఓటింగ్ ప్రక్రియ వల్ల రహస్య ఓటింగ్‌కు భంగం కలగదని వివరించారు. అంధుల సౌకర్యం కోసం బ్రెయిలీ లిపిలో వుండే మోడల్ బ్యాలెట్ పేపరు, ఒరిజినల్ బ్యాలెట్ పేపరు సరఫరా చేస్తున్నట్టు చెప్పారు. సహాయకుల విషయంలో రాజకీయ పార్టీల ప్రమేయం ఏమాత్రం ఉండదన్నారు. ఈ విషయంపై పీవోలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. సమావేశంలో డీఎంహెచ్‌వో డాక్టర్ హేమంత్, డీఈవో ఎంవీ లక్ష్మమ్మ, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ అజయ్‌బాబు, దివ్యాంగ శాఖ ఏడీ జీవీవీ జగదీశ్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు డి.రామ్మూర్తి, ఎంవీఎస్ఎస్ అధ్యక్షుడు పీఎస్‌టీ పట్నాయక్, టీసీటీ కార్యదర్శి శ్రీరామ్మూర్తి, వీసీఏపీ అధ్యక్షుడు కె.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చికెన్ ధరలు	
బ్యాగ్	రూ.లలో
రైతు ధర	107.00
లైవ్ ధర	127.00
విత్ స్కిన్	224.00
స్కిన్ లెస్	234.00

కోడి గుడ్లు (నెక్)	
వంద గుడ్లు	రూ.లలో
విశాఖపట్నం	415
విజయనగరం	419
శ్రీకాకుళం	419

కుమారపురంలో దాహం కేకలు

తాగునీటికి ఇబ్బంది పడుతున్న గ్రామస్థులు

- మెయిన్ పైప్‌లైన్‌కు రొయ్యల చెరువుల యాజమాన్యాలు అక్రమ కనెక్షన్లు
- గ్రామంలో కొళాయిలకు బిగించిన మోటార్లు తొలగించాలని మహిళల డిమాండ్



కుమారపురంలో ఖాళీ బిందెలతో ఆందోళన వ్యక్తం చేస్తున్న మహిళలు

పాయకరావుపేట రూరల్, మార్చి 30: మండలంలోని కుమారపురం గ్రామంలో తాగునీటికి గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గుక్కెడు నీరు ఇవ్వండి మహాప్రభో.. అని గ్రామ మహిళలు మొర పెట్టుకుంటున్నారు. కొళాయిల ద్వారా రోజుకు రెండు బిందెలు, లేకపోతే అసలు నీరే రాదని, ఒకొక్కసారి మూడు రోజులయినా కొళాయిల్లో తాగునీరు రాదని మహిళలు కాకి వరలక్ష్మి, కాలపురెడ్డి రమణమ్మ, కర్రి లక్ష్మి, నీలాపు లక్ష్మి, ఎస్.నాగలక్ష్మి, డి.రత్నం, నీలాపు నాగరత్నం, నీలాపు వెంకటలక్ష్మి, నీలాపు వరలక్ష్మి, నీలాపు రమణమ్మ, డి.వరలక్ష్మి, తదితరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. కుమారపురంలో మూడే వేల జనాభా నివసిస్తున్నది. మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న రాజగోపాలపురం నుంచి పైపులైన్ ద్వారా గ్రామంలోని మంచినీటి ట్యాంకులోకి నీరు చేరుతుంది. అయితే ఆ పైపులైన్‌కు రొయ్యల చెరువుల యాజమాన్యాలు అక్రమంగా కనెక్షను పెట్టుకొని నీటిని వాడుకోవడంతో గ్రామంలోకి నీరు రావడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. రొయ్యల చెరువుల వద్ద కనెక్షన్‌లు తొలగించాలని కోరుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. గ్రామంలో కొంతమంది కొళాయి కనెక్షన్‌లకు మోటార్లు బిగించుకున్నారని, దీనివల్ల మిగతా వారికి రావడం లేదని మహిళలు తెలిపారు. రొయ్యల చెరువులతో గ్రామంలోని నీరంతా ఉప్పు నీరుగా మారిపోయిందని మహిళలు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు, నాయకులు స్పందించి తాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

మోటార్లు తొలగించాలని నోటీసులు జారీ చేశాం

కుమారపురం గ్రామానికి వచ్చే తాగునీటి సరఫరా పైపులైనుకు రొయ్యల చెరువుల వద్ద వేసిన అక్రమ కొళాయి కనెక్షన్లను ఒకసారి తొలగించాం. గ్రామంలో కొళాయి కనెక్షన్‌లకు వేసిన మోటార్లు తీసివేయాలని నోటీసులు జారీ చేశాం. తదుపరి చర్యలు తీసుకొని తాగునీటి సరఫరాకు చర్యలు తీసుకుంటాం.

- గోవిందరావు, పంచాయతీ కార్యదర్శి, కుమారపురం

మూడు రోజులైంది.. మంచి నీరు లేదు..



కొళాయి నుంచి నీరు వచ్చి మూడు రోజులయ్యింది. కనీసం తాగడానికి గుక్కెడు మంచినీరు లేదు. అధికారులు పట్టించుకోవడం లేదు. మంచినీరులేక చచ్చిపోయేలా ఉన్నాం. కొంతమంది మోటార్లు వేసుకుని కొళాయి నీటిని వాడుకుంటున్నారు. నీరు ఇవ్వడానికి కూడా ఎవ్వరూ ముందుకు రావడం లేదు.

- నీలాపు కొండమ్మ, కుమారపురం

నన్ను గెలిపిస్తే అనకాపల్లికి మంచి గుర్తింపు తీసుకొస్తా

- ఆర్యవైశ్యులు ఆత్మీయ సమావేశంలో అనకాపల్లి బీజేపీ ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్



సమావేశంలో మాట్లాడుతున్న అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్

కొత్తూరు (అనకాపల్లి), మార్చి 30 : తనను గెలిపిస్తే అనకాపల్లికి మంచి గుర్తింపు తీసుకొస్తానని బీజేపీ అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సీఎం రమేశ్ అన్నారు. శనివారం అనకాపల్లి పట్టణంలోని ఉన్న వైఎంవీఏ హాలులో జరిగిన ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. అనకాపల్లి ప్రజలు మంచి నాయకులను ఎన్నుకుంటూ వస్తున్నారన్నారు. అందులో కొణతాల రామకృష్ణ, దాడి వీరభద్రరావు, పీలా గోవింద సత్యనారాయణ, గంటా శ్రీనివాసరావు వంటి వారు ఎన్నికయ్యారన్నారు. వైసీపీ నుంచి గెలిచిన గుడివాడ అమర్‌నాథ్ పరిశ్రమల మంత్రిగా ఎన్నికై ఒక్క పరిశ్రమను కూడా తీసుకురాలేకపోయారన్నారు. వ్యాపారులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంలో విఫలమయ్యారని విమర్శించారు. అనకాపల్లి యువతకు తగిన ఉద్యోగ అవకాశాలు కల్పిం చేందుకు ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటానని చెప్పారు. ఆర్యవైశ్యులు సంప్రదాయ పద్ధతుల్లో వ్యాపారాలు సాగిస్తారని, అటువంటి వారికి తగిన సౌకర్యాలు కల్పించడంలో వైసీపీ ప్రభుత్వం విఫలమైందన్నారు. అంతకుముందు కన్యకాపరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఉమ్మడి అభ్యర్థి కొణతాల రామకృష్ణ, మాజీమంత్రి దాడి వీరభద్రరావు, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడారు. ఈ సమావేశంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు బుద్ద నాగజగదీశ్వరరావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, టీడీపీ నాయకులు నీలబాబు, ఉగ్గిన రమణమూర్తి, గొంతిన శ్రీనివాసరావు, సూరె సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపమాకకు పోటెత్తిన భక్తులు

- కల్యాణ వెంకటేశ్వరుడికి ప్రత్యేక పూజలు



ఉపమాక ఆలయంలో బారులు తీరిన భక్తులు (ఇన్‌సెట్‌లో) స్వామివారు

నక్కపల్లి, మార్చి 30: ఉపమాక కల్యాణ వేంకటేశ్వరుడిని దర్శించుకోవడానికి శనివారం భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చి స్వామి వారిని దర్శించుకు న్నారు. భక్తుల గోవిందనామస్మరణతో ఆలయం మార్మోగింది. కొండపై వున్న స్వామి నిజరూపానికి ఆలయ అర్చకులు కృష్ణమాచార్యులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కింద ఆలయంలో ఉభయదేవేరులతో కూడిన కల్యాణ వేంకటేశ్వరుడిని కనులారా గాంచారు. క్యూ లైన్లన్నీ భక్తులతో నిండిపోగా, ఆలయ ఆస్థాన మండపం చుట్టూ భక్తులు వేచి వున్నారు. ఆలయ ప్రధానార్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు,అర్చకులు పీసపాటి శేషాచార్యులు, భాగవతం సాయి గోపాలాచార్యులు పూజా కార్యక్రమాలు చేశారు.

మద్యం అమ్మకాలపై ఆంక్షలు

- దుకాణాల్లో ఒకరికి ఒక్క బాటిల్
- సరకు కోసం మందుబాబుల పడిగాపులు



గోవాడలో మద్యం దుకాణం వద్ద వేచివున్న మందుబాబులు... (ఇన్‌సెట్‌లో) ఒకరికి ఒకే బాటిల్ అన్న బోర్డు

చోడవరం, మార్చి 31: ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వం మద్యం అమ్మకాలపై ఆంక్షలు విధించింది. వారం రోజులుగా ప్రభుత్వ మద్యం దుకాణాల వద్ద ఒకరికి ఒక బాటిల్‌కు మించి అమ్మడం లేదు. ఇందుకు దుకాణాల వద్ద ప్రత్యేకంగా బోర్డులు కూడా ఏర్పాటు చేశారు. ఎన్నికల కారణంగా మద్యం పక్కదారి పట్టే అవకాశం ఉండడంతో దుకాణాల వద్ద విక్రయాలకు బ్రేకులు వేసేలా అమ్మకాలను పరిమితం చేశారు. దీంతో సిబ్బంది కూడా దుకాణాలను రెండు మూడు గంటలు పాటు మూసివేయడం, తరువాత తెరిచి అమ్మడం చేస్తున్నారు. దీంతో మద్యం కోసం మందుబాబులు దుకాణాల వద్ద పడిగాపులు పడుతున్నారు. ఏటా ఒక నెలలో ఒక దుకాణంలో గరిష్ఠంగా అమ్మే మద్యం విక్రయాలు ఏవిధంగా ఉన్నాయో, ఈఏడాది కూడా అలానే ఉండాలని అధికారులు ఆదేశించినట్టు సమాచా రం. అంతకుమించి అమ్మకాలు ఉన్నట్టయితే అటువంటి సరకు అంతా ఎన్నికల కోసం బయటకు పోయే పరిస్థితి ఉండడంతో విక్రయాలపై అధికారులు ఈవిధమైన ఆంక్షలు పెట్టినట్టు తెలిసింది. వాస్తవానికి ఎన్నికల షెడ్యూల్ ప్రారంభం కావడంతో అప్పుడే గ్రామాల్లో మద్యం విక్రయాలు భారీగా పెరిగిపోయాయి. మందుబాబులు కూడా జోరుగానే మందు తాగుతున్నారు. దీంతో మార్చి నెల కోటా మించిపోయి మరీ దుకాణాల్లో అమ్మకాలు సాగినట్టు చెబుతున్నారు. ఉదాహరణకు గోవాడ మద్యం దుకాణంలో గత ఏడాది మార్చి నెలలో 56 లక్షల రూపాయల అమ్మకాలు జరిగితే ఈఏడాది మార్చి నెల పూర్తికాకుండానే రూ. 60 లక్షలు దాటి అమ్మకాలు జరిగాయి. చాలా దుకాణాల్లో ఇదే పరిస్థితి ఉంది. దీంతో దుకాణాల్లో అమ్మకాలు రోజుకి నాలుగైదు గంటలు నిలిపివేస్తుండడంతో, సిబ్బంది దుకాణం తెరిచే వరకూ మందుబాబులు అక్కడ పడిగాపులు పడుతున్నారు.

సవాళ్ల స్వీకరణకు సిద్ధంగా ఉండాలి

- అప్పుడే ఉన్నత స్థానానికి చేరుకునేందుకు అవకాశం
- జీవితంలో ఎప్పుడూ లిమిటేషన్స్, బౌండరీస్‌ను పెట్టుకోకూడదు
- యాక్సిస్ బ్యాంక్ సీఈవో అండ్ ఎండీ అమితాబ్ చౌదరి
- ఘనంగా ఐఐఎం విశాఖపట్నం ఎనిమిదో స్నాతకోత్సవం



పట్టాలు ప్రదానం చేస్తున్న యాక్సిస్ బ్యాంక్ ఎండీ అమితాబ్ చౌదరి

విశాఖపట్నం, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): సవాళ్ల స్వీకరణకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని, అప్పుడే తామున్న రంగంలో ఉన్నత స్థానానికి చేరుకునేందుకు అవకాశం ఉంటుందని యాక్సిస్ బ్యాంకు ఎండీ అండ్ సీఈవో అమితాబ్ చౌదరి పేర్కొన్నారు. నగరంలోని నోవాటెల్ హోటల్‌లో శనివారం సాయంత్రం ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ విశాఖపట్నం (ఐఐఎంవీ) ఎనిమిదో స్నాతకోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ వృత్తి జీవితంలో ఎదురయ్యే సవాళ్లే ఆ రంగంలో మెరుగైన స్థానంలో ఉండేలా చేస్తాయన్నారు. జీవితంలో ఎప్పుడూ లిమిటేషన్స్ బౌండరీస్ పెట్టుకోకూడదని విద్యార్థులకు అమితాబ్ సూచించారు. రానున్న ఆరేళ్లలో భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదగబోతోందన్నారు. సత్తా కలిగిన వారికి అనేక రంగాల్లో గొప్ప అవకాశాలు లభిస్తాయని ఈ సందర్భంగా ఆయన స్పష్టంచేశారు. భారత్ రానున్న రోజుల్లో గ్లోబల్ లీడర్‌గా ఎదగబోతోందని, డిజిటల్ లావాదేవీల్లో టాప్‌లో ఉందన్నారు. కొన్నిసార్లు రిస్క్‌తో కూడిన నిర్ణయాలు ఉన్నత స్థానానికి తీసుకు వెళతాయమన్నారు. జీవితాంతం నేర్చుకుంటూనే ఉండాలని, అప్పుడే ఉన్నత స్థానాన్ని చేరుకోవడం సాధ్యమవుతుందన్నారు. కొత్త ఆలోచనలను ఆవిష్కృతం చేయాలని ఈ సందర్భంగా చౌదరి సూచించారు. వృత్తిరీత్యా ఎదురయ్యే ఒత్తిడి నుంచి ఉపశమనం పొందేందుకు యత్నించాలని, అందుకు ఉన్న మార్గాలను అనుసరించాలన్నారు. ఇష్టంతో పనిచేస్తే మంచి ఫలితాలు రాబట్టడం సాధ్యపడుతుందన్నారు. ఐఐఎం బోర్డు ఆఫ్ గవర్నర్స్ చైర్మన్ హరి భార్టియా మాట్లాడుతూ ఇనిస్టిట్యూట్‌కు గొప్ప పేరు తీసుకువచ్చేలా విద్యార్థులు ఉన్నత స్థానానికి చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో ఐఐఎం డైరెక్టర్ ప్రొఫెసర్ ఎం.చంద్రశేఖర్‌తోపాటు ప్రొఫెసర్లు, అధిక సంఖ్యలో విద్యార్థులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు పట్టాలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా తొలిసారి ఇద్దరు విద్యార్థులకు పీహెచ్‌డీ పట్టాలను ప్రదానం చేశారు.

ప్రాణం ఉన్నంత వరకు టీడీపీలోనే...

- పార్టీ మారే ప్రసక్తే లేదు.. కార్యకర్తగా కొనసాగుతా
- ఆత్మీయ సమావేశంలో మాజీ మంత్రి బండారు వెల్లడి



మాట్లాడుతున్న మాజీ మంత్రి బండారు

పరవాడ, మార్చి 30: 'నా ప్రాణం ఉన్నంత వరకూ టీడీపీలోనే ఉంటాను..పార్టీ మారే ప్రసక్తే లేదు... కార్యకర్తగా కొనసాగుతా... నియోజకవర్గంలో కార్యకర్తలందరికీ అండగా ఉంటా'..అని సీనియర్ నేత, మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి స్పష్టంచేశారు. శనివారం అనకాపల్లి జిల్లా పరవాడ మండలం వెన్నెలపాలెంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 42 ఏళ్ల రాజకీయ జీవితంలో తాను ఎన్నో ఎత్తుపల్లాలు చూశానన్నారు. 2019లో టీడీపీ తరపున పోటీ చేసిన వారందరికీ చంద్రబాబు టికెట్లు కేటాయించారని తన ఒక్కడికి మాత్రమే అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తంచేశారు. పార్టీ తరపున ఎన్నో పోరాటాలు చేశానని, అయినప్పటికీ తనకు ఈసారి పెందుర్తి సీటు కేటాయించకపోవడం మానసిక క్షోభకు గురిచేసిందన్నారు. గత ఐదేళ్లు పార్టీ తరపున పోరాటాలు చేసినప్పటికీ అధిష్ఠానం నుంచి గుర్తింపు లభించకపోవడం బాధించిందన్నారు. గతంలో పలు పార్టీల నుంచి ఆహ్వానం వచ్చినప్పటికీ తాను ఏనాడూ పార్టీ విడిచి వెళ్లే ఆలోచన చేయలేదన్నారు. బతికినంత కాలం టీడీపీ జెండాను మోస్తానని ఆయన స్పష్టం చేశారు. తన 42 ఏళ్ల రాజకీయ జీవితంలో అండగా ఉన్న కార్యకర్తలందరికీ రుణపడి ఉంటానని ఈ సందర్భంగా బండారు భావోద్వేగంతో అన్నారు. బహుశా తనకు ఇదే చివరి సమావేశం కావచ్చునని, కార్యకర్తలకు ఎలాంటి ఆపద వచ్చినా తాను పోరాడతానని ఈ సందర్భంగా బండారు స్పష్టం చేశారు. ఈ సమావేశానికి పెందుర్తి నియోజకవర్గ పరిధిలో గల కార్పొరేటర్లు, మాజీ ఎంపీపీలు, జడ్పీటీసీ మాజీ సభ్యులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, బూత్ ఇన్‌చార్జులు, క్లస్టర్ ఇన్‌చార్జులు, అభిమానులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

బండారుకు సముచిత స్థానం కల్పించాలి: కార్యకర్తల డిమాండ్

మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తికి సముచిత స్థానం కల్పించాలని పార్టీ నేతలు, కార్యకర్తలు డిమాండ్ చేశారు. 42 ఏళ్ల పాటు పార్టీలోనే ఉంటూ ఎన్నో పోరాటాలు చేసిన ఆయనకు అధిష్ఠానం అన్యాయం చేయడం తగదన్నారు. బండారుకు తగిన గుర్తింపు ఇవ్వాలని, తామంతా ఆయన వెంటే ఉంటామని స్పష్టం చేశారు.

విద్యార్థిని కుటుంబానికి అండగా ఉంటా

- రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ గజ్జల వెంకటలక్ష్మి

నాతవరం, మార్చి 30: మధురవాడ ఇంజనీరింగ్ కళాశాలలో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిని కుటుంబానికి తాము అండగా ఉంటామని రాష్ట్ర మహిళ కమిషన్ చైర్‌పర్సన్ గజ్జల వెంకటలక్ష్మి హామీ ఇచ్చారు. శనివారం రాత్రి ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిని స్వగ్రామం వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె వచ్చేటప్పటికీ కుటుంబ సభ్యులు కుమార్తె మృతదేహం తీసుకురావడానికి వెళ్లారు. మృతదేహం వచ్చేవరకు ఆమె అక్కడే ఉన్నారు. ఈ సందర్భంగా ఆమె 'ఆంధ్రజ్యోతి'తో ఫోన్లో మాట్లాడుతూ.. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఆ కుటుంబానికి ఆర్థిక సాయం చేయడంపై మాట్లాడనన్నారు. అంతకుముందు గ్రామ సమస్యల గురించి గ్రామస్థులను అడగ్గా ముందు ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిని కుటుంబానికి ప్రభుత్వం ఏ సాయం చేసి ఆదుకుంటుందో చెప్పాలని కోరారు. అలాగే తమకు కోతుల బెడద ఉందని కొందరు చెప్పారు.

AJC CLASSIFIEDS

DRIVING SCHOOL

★ Leo Ladies Driving School. How to Learn 2 & 4 Wheeler's in easy tips. Professional Lady instructor at ur Convenience time & Place (Pickup & Drop). Cont.: 9866372668
AJV_153400

EDUCATION

DISTANCE EDUCATION

★ Failed / Discontinued students can complete degree in one sitting. Pass guarantee. Online Degree, MBA, MCA admissions in AU, Nagarjuna and KL univesities. Ph: 7997296796
AJV_183237

OLDAGE HOME

★ వృద్ధులకు మంచాన ఉన్నవారికి ఆహ్లాదకరమైన వాతావరణంలో డాక్టర్ల పర్యవేక్షణలో సేవలు లభించును. మరియు మీ ఇంటి వద్దకే సేవలు. మురళీనగర్. 9640428395.
AJV_183244

WANTED AGRICULTURE LAND LEASE

★ జిరాయితీ భూములు 10 ఎకరములు పైబడి సరుగుడు, నీలగిరి తోటలు పెంచుటకు లీజుకు కావలెను సరుగుడు & నీలగిరి క్లోన్స్ అమ్మబడును. ఫోన్: 9849133606. జగన్ ఎవర్‌గ్రీన్ నర్సరీ, రాజుపేట.
AJV_183228

FURNITURE FOR SALE

★ Furniture for Sale. 1) Tables with Glass Tops, 2) Fiber Chairs, 3) Sofas, 4) Executive Chairs. Cont.: 9949658428, 9866036817
AJV_182766

JOBS

★ విశాఖపట్నం నందు లాడ్జి & రెస్టారెంట్‌లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్, క్యాషియర్, బెల్‌బాయ్స్, వెయిటర్స్ కావలెను. ఫోన్: 9246234599.
AJV_183246

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

REAL ESTATE

FLAT FOR SALE

★ Ready to occupy : 2 BHK 1100 sft., 1200 sft, E/N/S Facing, 80 ft. Road, Sujatha Nagar. Ph: 9949257507, 9701592494
AJV_183267

★ 2 BHK, 1020 sft., North & South Facing, Jogilamma Bus Stop, Chinamushidiwada, Cont.: 9494146883, 8555856769
AJV_183234

★ 2 B/R 825 sft. N/F, Satya Sai Residency, Nr Virat Nagar, Laxminarasimha Nagar, Nr. Simhachalam Depot., Flat for Sale. Cont.: 8978623126
AJV_183243

★ 3 BHK 2750 Sft. Total Cupboard Works & Fully Furnished, Sea View, Each Floor one Flat, Two Car Parking, near by TAJ Hotel, R.K.Beach, Vizag Cont.: 9849188559
AJV_183087

PLOTS FOR SALE

★ అనకాపల్లి జిల్లా, దేవరాపల్లి మండలం గరిసింగి (ఎస్.ఎ.డి. జంక్షన్ నుండి 50 కి.మీ.) వద్ద 60 ఎకరాలలో అగర్, శాండిల్‌వుడ్ & డేట్స్ ప్లాంటేషన్ మరియు రిసార్ట్స్ (క్లబ్ హౌస్, స్విమ్మింగ్‌పూల్, కాటేజస్, కేంపింగ్, బోటింగ్ & ఫిషింగ్ లాంటివి) సదుపాయాలతో అభివృద్ధి చేయబడుచున్న వెంచర్ 'ఫీనిక్స్ వ్యాలీ'లో ప్లాట్లు కొనుగోలు చేయుటకు / సైట్ విజిట్ చేయుటకు సంప్ర॥ 7386435677
AJV_183227

★ తగరపువలస హైవేకి దగ్గర్లో 100 గజాల స్థలం (W/F) అమ్మకానికి కలదు. సంప్రదించండి : 9912937140
AJV_183241

★ VUDA Plot - 179 sq.yds. S/F 33 ft. Road, Simhapuri Layout, BRTS 200 ft. Road 1/2 km Simhachalam to Vepagunta Road. Cont.: 8309494629, 9885180930
AJV_183247

LAND FOR SALE

★ MVR Consultancy 6 acres of farm land for outright sale on Vskp to Araku Road NR Santhapeta with complete fence @1 Lakh per cent. Cont. 9848372035
AJV_183238

★ కొత్తవలసకు 5 km దూరంలో S.No.23 లో అర ఎకరా మామిడితోట అమ్మకం. ప్రకృతి ఎవెన్యూ లేఅవుట్ అప్పన్నపాలెం విలేజ్, ఎస్.కోట నుండి అరకు హైవేకు 1/2 km లో. సంప్ర॥ 8985652909
AJV_183236

LAND FOR SALE

★ భోగాపురం ఎయిర్పోర్ట్ దగ్గరలో గంట్లం విలేజ్ అనుకొని, శ్రీ శాంతి రిసార్ట్స్ దగ్గర్లో, ఒక (1) ఎకరం Land అమ్మకానికి కలదు. Ph: 8790012309 / 99086 64019 AJH-002245

RENT / SALE

★ Asilmetta, RTC Complex. 1) 3 అంతస్తులు అద్దెకు 95,000 Rs. ప్రస్తుతం Boys Hostel ఉంది. 2) Ground Floor 24 Sitting AC Restaurant for Sale. 35,000/- Rent. Cont.: 8008470550
AJV_183235

For Advertisement Contact :
9963231176, 9966165093

నిరుద్యోగులను నట్టేట ముంచిన జగన్‌రెడ్డి

▸ టీడీపీ జిల్లా అధ్యక్షుడు బుద్ద నాగజగదీశ్వరరావు



మాట్లాడుతున్న బుద్ద నాగజగదీశ్వరరావు

తుమ్మపాల, మార్చి 30 : రాష్ట్రంలో నిరుద్యోగ యువతను ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి నట్టేట ముంచేశారని టీడీపీ జిల్లా అధ్యక్షుడు బుద్ద నాగజగదీశ్వరరావు ఆరోపించారు. శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఏటా జనవరిలో నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఉద్యోగావకాశాలు కల్పిస్తామని మాయమాటలు చెప్పి యువతను మోసగించారన్నారు. 57 నెలలు తరువాత ప్రకటించిన డీఎస్సీ కూడా జరిగే పరిస్థితి లేదన్నారు. అలాగే రాష్ట్ర పెన్షనర్ అసోసియేషన్ కార్యదర్శి కాశీవిశ్వేశ్వరరావు మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి, ముఖ్యమంత్రి కలిసి మెగా డీఎస్సీని నిర్వహించి తీరుతామని చెప్పి ఐదేళ్లు గడుస్తున్నా ఒక్క పోస్టు కూడా భర్తీ చేయకపోవడం దారుణమన్నారు. గతేడాది 10,416 పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేసిన పోస్టులను నేటికి భర్తీ చేయలేని దద్దమ్మ ప్రభుత్వమన్నారు. కార్యక్రమంలో నాయకులు కాండ్రేగుల సత్యనారాయణ పాల్గొన్నారు.

షుగర్ ఫ్యాక్టరీలను తెరిపించేందుకు ప్రయత్నిస్తా

▸ తాండవ, ఏటికొప్పాక కార్మికులతో వంగలపూడి అనిత



అనితకు వినతిపత్రం అందజేస్తున్న తోట నగేశ్, కార్మిక నేతలు

పాయకరావుపేట, మార్చి 30: నియోజకవర్గంలోని తాండవ, ఏటికొప్పాక సహకార చక్కెర కర్మాగారాలను తెరిపించేందుకు ప్రయత్నిస్తానని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వంగలపూడి అనిత అన్నారు. శనివారం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేశ్ ఆధ్వర్యంలో పలువురు తాండవ షుగర్స్ కార్మిక నాయకులు, ఉద్యోగులు అనితను కలిసి షుగర్స్ ఫ్యాక్టరీలను తెరిపించేందుకు కృషిచేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చక్కెర కర్మాగారాలకు ఆర్థిక సాయం అందించి ప్రోత్సహించాల్సిన వైసీపీ ప్రభుత్వం గడచిన ఐదేళ్లలో కనీసం పట్టించుకోకపోవడంతో మూతపడ్డాయన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో ఎన్డీఓ కూటమి అధికారంలోకి రావడం ఖాయమని, తాండవ, ఏటికొప్పాక సహకార రంగంలోని చక్కెర కర్మాగారాలను అన్నివిధాలుగా ఆదుకోవడం జరుగుతుందని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు, కొప్పిశెట్టి వెంకటేశ్, దేవవరపు రాజబాబు, జనసేన నాయకురాలు నారపురెడ్డి పద్మ, తాండవ షుగర్స్ కార్మిక నాయకులు కర్రి శ్రీను పాల్గొన్నారు.

కన్నబాబు.. నీ పని అయిపోయింది

▸ ఎలమంచిలి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి సుందరపు



విలేకరులతో మాట్లాడుతున్న జనసేన అభ్యర్థి సుందరపు విజయకుమార్

అచ్యుతాపురం రూరల్, మార్చి 30 : ఎమ్మెల్యే కన్నబాబు నీ పని అయిపోయిందంటూ జనసేన ఎలమంచిలి ఎమ్మెల్యే అభ్యర్థి సుందరపు విజయ్‌కుమార్ ఎద్దేవా చేశారు. శనివారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. పార్టీ గడ్డు పరిస్థితిలో 9 ఏళ్లపాటు తాను టీడీపీ కోసం పనిచేశానని అన్నారు. మూడు పార్టీల అభిమానులు పూర్తిగా తనకే మద్దతును ఇస్తున్నారన్నారు. ఐవీఆర్ఎస్ కాల్‌లో తన పేరుతో ఓటు వేస్తారా అని వస్తున్న ఫోన్‌కాల్ ప్రశ్నపై ఎమ్మెల్యే తనపై అబద్ధపు ప్రచారం చేయిస్తున్నారన్నారు. డబ్బిచ్చి ఓటరును కొనలేరని, ఎన్నికల్లో కన్నబాబును ఇంటికి పంపించడం ఖాయమన్నారు. ఈ నెల 6న అచ్యుతాపురంలో జనసేన నాయకుడు పవన్ కల్యాణ్ చేస్తున్న వారాహి యాత్రను జయప్రదం చేయాలని సుందరపు విజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. సమావేశంలో జనసేన నాయకులు బైలపూడి రామదాసు, జనపరెడ్డి శ్రీనివాసరావు, కరెడ్ల ప్రకాష్, శరగడం నాగార్జున, ఆడారి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి'

తుమ్మపాల, మార్చి 30 : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని దిశ ఎస్ఐ రాములమ్మ పేర్కొన్నారు. బవులవాడలో 60 రోజులుగా ఎస్వీడీఎస్, లూపిన్ ఫార్మా కంపెనీ ఆధ్వర్యంలో బవులవాడలో ప్రారంభమైన ఉచిత కుట్టు శిక్షణ ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. మహిళలు తమ కాళ్లపై తాము నిలబడేలా నచ్చిన రంగాన్ని ఎంచుకుని శ్రమించాలన్నారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్‌లను అందజేశారు. లూపిన్ ఫార్మా కంపెనీ మేనేజర్ ఎన్.శ్రీనివాసరావు, ఎస్వీడీఎస్ కార్యదర్శి కర్రి జోగినాయుడు పాల్గొన్నారు.

ప్రత్యేక అవసరాల పిల్లలను గుర్తించాలి : డీఈవో

అనకాపల్లి టౌన్, మార్చి 30 : ప్రత్యేక అవసరాల గల పిల్లలను గుర్తించి చైల్డ్ ఇన్ఫో, యూ.డైస్ ప్లస్‌లో తప్పనిసరిగా అప్‌డేట్ చేయాలని డీఈవో వెంకటలక్ష్మమ్మ సూచించారు. శనివారం జీవీఎంసీ పట్టణ బాలికోన్నత పాఠశాలలో జిల్లా సహిత విద్యా సమన్వయ అధికారిణి బి. శకుంతల ఆధ్వర్యంలో జిల్లాలోని హెచ్‌ఎంలకు, భవిత కేంద్రాల హెచ్‌ఎంలు, సీడీపీవోలు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ యూ. డైస్ ప్లస్ ప్రత్యేక అవసరాల గల పిల్లలను అప్‌డేట్ చేయడం వల్ల వారికి కల్పించబడిన అన్ని రకాల సేవలు, సదుపాయాలు అందజేయడం జరుగుతుందన్నారు. దివ్యాంగ పిల్లల కోసం ఏపీ సమగ్ర శిక్ష అనేక కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ ఏపీవో వెంకటేశ్వరరావు, రీసోర్స్‌పర్సన్లు బొడ్డు మహాలక్ష్మినాయుడు, దేముడుబాబు, బీవీ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లిలో రన్ ఫర్ జీసస్

తుమ్మపాల, మార్చి 30 : అనకాపల్లి పట్టణంలో గుడ్ ఫ్రై డే, ఈస్టర్ పర్వదినాలు సందర్భంగా శనివారం యూనైటెడ్ పాస్టర్ ఫెలోషిప్, క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం జరిగింది. సెంటినరీ బాప్టిస్టు చర్చి నుంచి నెహ్రూచౌక్, రింగురోడ్డు, రైల్వే స్టేషన్, ఆర్టీసీ కాంప్లెక్స్ మీదుగా క్రైస్తవ సంఘాల విశ్వాసులు, యువకులు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకుడు రెవరెండ్ కె.సన్నిజేమ్స్ మాట్లాడుతూ ప్రతీ ఏటా రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సంఘాల ప్రతినిధులు సీహెచ్. ప్రకాష్, క్రాంతిపాల్, కేపీడీఆర్ ప్రసాద్, వినోద్‌అబ్రహం, ఏసురత్నం, రాజుబాబు, జోసఫ్, పీటర్‌వైజ్‌మెన్, మంత్రి జయరజని పాల్గొన్నారు.

దాడి వీరభద్రరావు రాజకీయ గురువు

▸ అనకాపల్లి బీజేపీ ఎంపీ అభ్యర్థి సీఎం రమేశ్

అనకాపల్లి టౌన్, మార్చి 30 : తన రాజకీయ గురువు దాడి వీరభద్రరావు అని అనకాపల్లి బీజేపీ ఎంపీ అభ్యర్థి సీఎం రమేశ్ అన్నారు. మాజీ మంత్రి దాడి వీరభద్రరావును ఆయన నివాసంలో శనివారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రమేశ్ మాట్లాడుతూ 30 ఏళ్ల కిందట తాను రాజకీయాల్లోకి ప్రవేశించే నాటికి దాడి వీరభద్రరావు ఒక పెద్ద రాజకీయవేత్తగా ఉండేవారన్నారు. అశోక్‌గజపతిరాజు రాష్ట్రంలో పెద్ద నాయకులుగా ఉండేవారని, వారిని చూసి తానెంతో నేర్చుకున్నానన్నారు. కూటమి అభ్యర్థిగా నిల్చున్న తనకు అందరి ఆశీర్వచనాలు అందజేయాలని కోరేందుకు ఇక్కడకు వచ్చానన్నారు. ఎంపీగా గెలిస్తే వీరభద్రరావు సలహాలు, సూచనలు మేరకు తాను ముందుకు వెళ్తానన్నారు. మాజీ మంత్రి దాడి వీరభద్రరావు మాట్లాడుతూ బీజేపీ ఎంపీ అభ్యర్థిగా సీఎం రమేశ్ రావడం అభినందనీయమన్నారు. టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలకు వేర్వేరు కార్యాలయాలు ఉండరాదని, అన్నింటికి కలిపి ఒకటే ఉమ్మడి కార్యాలయం ఏర్పాటు చేసుకోవాలన్నారు. అది కూడా తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పీలా గోవింద సత్యనారాయణ అధ్యక్షతన ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పీవీఎస్ మాధవ్, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు డి. పరమేశ్వరరావు, కర్రి దివాకర్‌రావు, కాండ్రేగుల కృష్ణ అప్పారావు, మళ్ల రాజా, కోటిపల్లి జేజిబాబు, దాడి అభిమానులు పాల్గొన్నారు.



దాడిని కలిసిన సీఎం రమేశ్, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద, బీజేపీ నేతలు

వైసీపీ పాలనలో నియోజకవర్గానికొక వీరప్పన్ : కొణతాల

కొత్తూరు, మార్చి 30 : వైసీపీ పాలనలో నియోజకవర్గానికొక వీరప్పన్‌ను తయారు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని జనసేన అనకాపల్లి అసెంబ్లీ అభ్యర్థి కొణతాల రామకృష్ణ ఆరోపించారు. పట్టణంలోని ప్రైవేటు కళ్యాణ మండపంలో శనివారం 81వ డివిజన్ కార్యకర్తలతో నిర్వహించిన కాఫీ విత్ కేడర్ సమావేశంలో ఆయన మాట్లాడారు. గంజాయి, డ్రగ్స్ ముఠాలతో కొంతమంది వైసీపీ నాయకులకు సంబంధాలున్నాయన్నారు. దోపీడీయే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని విమర్శించారు. దేశంలోనే కల్తీ మద్యం అమ్ముతున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన గుర్తు గాజు గ్లాసుకు, ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ గుర్తు కమలానికి ఓటు వేసి అత్యధిక మెజార్టీలో గెలిపించాలని కోరారు. ప్రతి ఒక్కరూ గెలుపే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు బుద్ద నాగజగదీశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ, బొద్దపు ప్రసాద్, దూలం గోపీ, దనాల విష్ణుచౌదరి తదితరులు, పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కొణతాల రామకృష్ణ

జగన్‌ను సాగనంపడమే లక్ష్యం కావాలి : అనిత

నక్కపల్లి, మార్చి 30: 'ఈ ఎన్నికల్లో అందరి లక్ష్యం ఒక్కటే.. జగన్ సర్కారును సాగనంపడమే.. ఎన్నికల్లో విజయం కోసం గ్రామ స్థాయి నాయకులంతా ఈగోలను పక్కన పెట్టాలని' టీడీపీ పాయకరావుపేట అభ్యర్థి వంగలపూడి అనిత పార్టీ నేతలు, శ్రేణులకు ఉద్బోధించారు. శనివారం రాత్రి తన నివాసం వద్ద జరిగిన టీడీపీ నియోజకవర్గ నేతల సమావేశంలో ఆమె మాట్లాడారు. వైసీపీ సర్కార్‌ను గద్దె దింపడం కోసం టీడీపీ, జనసేన అధినేతలు చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఎటువంటి ఈగోలు లేకుండా పొత్తుపెట్టుకున్న విషయాన్ని గుర్తు చేశారు. బీజేపీ కూడా పొత్తులో వుండడం మరింత లాభదాయకమన్నారు. ఈ ఎన్నికల్లో ప్రతీ ఓటు విలువైనదేనని, ఎవరైనా పార్టీలోకి వస్తానంటే అభ్యంతరం చెప్పడం కుదరదని, పార్టీలో వున్న వారి ప్రాధాన్యతకు ఏమాత్రం ఇబ్బంది లేకుండా చూస్తానని చెప్పారు. జనసేన, బీజేపీ నాయకులను కలుపుకుని ప్రచారంలో దూసుకుపోవాలని పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ ఆవిర్భావం నుంచి నియోజకవర్గంలో సేవలందిస్తున్న పలువురు సీనియర్లను వంగలపూడి అనిత ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు లాలం కాశీనాయుడు, కొప్పిశెట్టి వెంకటేశ్, అమలకంటి అబద్ధం, జానకి శ్రీను, కొప్పిశెట్టి బుజ్జి, కురందాసు నూకరాజు పాల్గొన్నారు.



టీడీపీ ముఖ్యనేతల సమావేశంలో మాట్లాడుతున్న అనిత

'పేట'లో 49 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు

కోటవురట్ల, మార్చి 30: పాయకరావుపేట నియోజకవర్గంలో 49 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్నట్టు గుర్తించామని నియోజకవర్గ రిటర్నింగ్ అధికారిణి గీతాంజలి అన్నారు. శనివారం తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నికల సెక్టార్ అధికారులు, వీఆర్‌వోలతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ప్రజలు శాంతియుత వాతావరణంలో ప్రజలు ఓటుహక్కు వినియోగించుకునేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నియోజకవర్గంలో 292 పోలింగ్ కేంద్రాలున్నాయని, మండలంలో 52 పోలింగ్ కేంద్రాలున్నాయన్నారు. నియోజవర్గంలో 2 లక్షలు 47వేల 528 మంది ఓటర్లు తమ ఓటుహక్కును వియోగించుకోనున్నారని ఆమె తెలిపారు. ఎన్నికల కోడ్ విఘాతం కలిగించినా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడినా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే ముందస్తు చర్యలు తీసుకున్నామన్నారు. ఓటర్లను ఎవరైనా ఇబ్బంది పెట్టినా, బెదిరించినట్టు ఎవరిపైన అనుమానం ఉన్న కేసులు నమోదు చేస్తామన్నారు. అనంతరం పందూరు, గొట్టివాడ, కోటవురట్ల పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయలను ఆమె తనిఖీ చేశారు. ఈ సమావేశంలో తహసీల్దార్ వెంకటరమణ, డీటీ అన్నాజీరావు, ఎస్ఐ రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ స్టేషన్లను పరిశీలించిన ఆర్‌వో

ఎస్.రాయవరం: మండలంలోని తిమ్మాపురం, కొరుప్రోలు గ్రామాల్లో ఉన్న పోలింగ్ స్టేషన్లను శనివారం ఆర్‌వో గీతాంజలి, తహసీల్దార్ జయలక్ష్మి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్‌వో పోలింగ్ స్టేషన్‌ల వద్ద అన్ని వసతులు సక్రమంగా ఉన్నాయా లేదా అనేది చూసి స్థానిక బీఎల్‌వోలకు పలు సూచనలు చేశారు.

పదవీ విరమణ పొందిన కానిస్టేబుళ్లకు సత్కారం

తుమ్మపాల, మార్చి 30 : పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ ఈ నెలలో పదవీవిరమణ చేయనున్న ఏఆర్ ఎస్ఐ టి. అప్పారావు, చీడికాడ పీసీ హెడ్‌కానిస్టేబుల్ జి.ధనరాజ్ కుటుంబాలను శనివారం జిల్లా ఎస్పీ కేవీ మురళీకృష్ణ తన కార్యాలయంలో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ ఉద్యోగం చాలా ఒత్తిడితో కూడుకున్నదన్నారు. సుదీర్ఘ కాలం పోలీస్‌శాఖకు సేవలందించి పదవీవిరమణ పొందుతున్న సిబ్బంది కుటుంబాలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి. విజయభాస్కర్, సిబ్బంది పి.సత్యనారాయణరావు, బి. అప్పారావు, పి.నాగేశ్వరరావు, బి.శారదా తదితరులు పాల్గొన్నారు.



పదవీవిరమణ పొందిన సిబ్బందిని సత్కరించిన జిల్లా ఎస్పీ కేవీ మురళీకృష్ణ

బొగ్గు లారీల రాకపోకలపై చర్యలు చేపట్టాలి

▸ సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి డిమాండ్

పరవాడ, మార్చి 30 : పరవాడ మీదుగా అధిక లోడులతో నిబంధనలకు విరుద్ధంగా రాకపోకలు సాగిస్తున్న బొగ్గు లారీలపై కేసులు పెట్టాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పరిమితికి మించి బొగ్గును రవాణా చేయడం వల్ల రహదారులపై బొగ్గు పడి తీవ్ర కాలుష్యానికి కారణమవుతుందన్నారు. దీనికితోడు ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. అధిక లోడుతో రాకపోకలు సాగిస్తున్న లారీలపై పోలీస్, రవాణాశాఖ అధికారులు దృష్టిసారించాలన్నారు.

వైసీపీ మండల ప్రధాన కార్యదర్శిగా కనకరావు

సబ్బవరం, మార్చి 30 : మండలంలోని టెక్కలిపాలెం మాజీ సర్పంచ్ గవర కనకరావు వైసీపీ మండల ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ ఉత్తర్వులను పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ శనివారం ఆయనకు అందజేశారు. కనకరావును ఎమ్మెల్యే అభినందించారు.

చలపతిరావును కలిసిన సీఎం రమేశ్

రాంబిల్లి, మార్చి 30 : అనకాపల్లి బీజేపీ ఎంపీ అభ్యర్థి సీఎం రమేశ్ మాజీ ఎంపీ పప్పల చలపతిరావును శనివారం దిమిలిలోని ఆయన నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. తన గెలుపునకు సహకరించాలని, అందుకు అవసరమైన సూచనలు, సలహాలు ఇవ్వాలని కోరారు. అనంతరం పప్పల చలపతిరావును సీఎం రమేశ్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ మాధవ్, బీజేపీ నేత వర్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నూకాంబిక ముఖద్వారం స్థాపన

అనకాపల్లి టౌన్, మార్చి 30 : స్థానిక నూకాంబిక అమ్మవారి ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా శనివారం అమ్మవారి ముఖద్వారం స్థాపన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బండారు ప్రసాద్, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఐపీఎల్ సమరం

... 5వ పేజీ తరువాయి

కీపింగ్‌కు మాత్రమే పరిమితమయ్యాడు. రాయల్ చాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన తొలి మ్యాచ్‌లో, గుజరాత్ టైటాన్స్‌లో జరిగిన రెండో మ్యాచ్‌లో కూడా ధోనీ బ్యాటింగ్ చేయలేదు. దీంతో ఆదివారం ఇక్కడ ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగే మ్యాచ్‌లో ధోనీ బ్యాటింగ్ చేస్తే చూడాలని అభిమానులు ఉవ్విళ్లూరుతున్నారు.ఇప్పటికే అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పిన టీమిండియా మాజీ సారథి మహేంద్రసింగ్ ధోనీ దాదాపు ఐదేళ్ల తర్వాత విశాఖలో ఆడనుండడం, రానున్న ఐపీఎల్ సీజన్‌లో ఆడే అవకాశాలు తక్కువగా ఉండడం, ఐపీఎల్‌లో చెన్నై సూపర్‌కింగ్స్ బలమైన జట్టు కావడం వంటి అనేక కారణాలు ఈ మ్యాచ్‌పై క్రేజ్‌ను పెంచాయి. దీంతో టికెట్లు హాట్‌కేకుల్లా అమ్ముడుపోయాయి. ఆన్‌లైన్‌లో టికెట్లు లభించని క్రీడాభిమానులు కాంప్లిమెంటరీ పాస్‌ల కోసం యత్నిస్తున్నారు.

పిచ్‌పై అంచనాలు : ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలోని పిచ్ (వికెట్)పై 200కు పైగా స్కోరు వచ్చే అవకాశాలున్నాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. అలాగే టాస్ కూడా కీలకం అవుతుందని భావిస్తున్నారు.

బార్ కోడ్ ఎంట్రీ : ప్రవేశ ద్వారాల వద్ద వైఫైతో కూడా స్కానర్ బోర్డులను ఏర్పాటుచేశారు. ప్రేక్షకులు టికెట్‌పై ఉన్న బార్ కోడ్‌ను స్కాన్ చేసి లోపలకు ప్రవేశించాల్సి ఉంటుంది. తోపులాట లేకుండా ఉండేందుకు మ్యాచ్ మొదలు కావడానికి రెండు గంటల ముందు నుంచి లోపలకు పంపించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

భారీ బందోబస్తు: మ్యాచ్ నేపథ్యంలో భారీ బందోబస్తును ఏర్పాటుచేశారు. మరోవైపు ఢిల్లీ క్యాపిటల్స్ యాజమాన్యం ప్రైవేటు సెక్యూరిటీని నియమించుకుంది. ప్రైవేటు సిబ్బందిని పూర్తిస్థాయిలో స్టేడియం లోపల వినియోగించనున్నారు. మ్యాచ్‌కు విపరీతమైన క్రేజ్ రావడంతో స్టేడియం బయట భారీసంఖ్యలో అభిమానులు గుమిగూడే అవకాశాలున్న నేపథ్యంలో పోలీసు సిబ్బంది ప్రత్యేక భద్రత చర్యలు చేపట్టనున్నారు.

ఇరు జట్లు సాధన : శనివారం ఇరుజట్ల ఆటగాళ్లు సాధన చేశారు. సాయంత్రం 4.30 గంటల ప్రాంతంలో చెన్నై సూపర్‌కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ ఆటగాళ్లు స్టేడియానికి చేరుకుని బ్యాటింగ్, బౌలింగ్ ప్రాక్టీసు చేశారు.

రైతు బజారు ఏర్పాటయ్యేనా?

... 5వ పేజీ తరువాయి

స్థలం, ఎన్టీఆర్ మార్కెట్ యార్డులో ఖాళీ ప్రదేశాన్ని అప్పటి అధికారులు పరిశీలించారు. దీనిపై ఒక నిర్ణయం తీసుకునేలోగా ఎన్నికలు రావడం, వైసీపీ అధికారంలోకి రావడంతో ఈ ప్రక్రియకు బ్రేక్ పడింది. అయితే 2020 మార్చి ఐదో తేదీన అనకాపల్లికి రైతు బజారు మంజూరు చేస్తూ రాష్ట్ర మార్కెటింగ్ శాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. కానీ ఈ విషయాన్ని జిల్లాల పునర్విభజన జరిగే వరకు మార్కెటింగ్‌శాఖ అధికారులు బయటపెట్టలేదు. ఈ నేపథ్యంలో గత ఏడాది జూన్‌లో మార్కెటింగ్ శాఖ ఏడీగా వచ్చిన రవికిరణ్ అనకాపల్లిలో రైతుబజార్ ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించాలని కలెక్టర్‌కు లేఖ రాశారు. దీనిని పరిశీలించిన కలెక్టర్ పట్టణంలో ఖాళీగా ఉన్న స్థలాలను పరిశీలించి నివేదిక అందజేయాలని ఆర్డీవోను ఆదేశించారు. ఆర్డీవో, మార్కెటింగ్‌శాఖ అధికారులు కలిసి గాంధీ మార్కెట్ వద్ద నిరుపయోగంగా ఉన్న డీసీఎంఎస్ స్థలాన్ని, జీవీఎంసీ కార్యాలయం పక్కన వాహనాలను పార్కింగ్ చేసే స్థలాన్ని పరిశీలించారు. వీటిలో గాంధీమార్కెట్ వద్ద డీసీఎంఎస్ స్థలం అన్నివిధాలా అనుకూలంగా ఉంటుందని నిర్ణయించారు. ఈ స్థలాన్ని రైతు బజారుకు కేటాయించాలని డీసీఎంఎస్ పాలకవర్గాన్ని, అధికారులను కోరారు. అయితే ఇక్కడ వాణిజ్య దుకాణ సముదాయాన్ని నిర్మించే ఆలోచన ఉన్నట్టు వారు తెలపడంతో ఆ స్థలం అందుబాటులోకి రాదని అధికారులు నిర్ణయించుకున్నారు. కాగా గాంధీమార్కెట్‌కు సమీపంలోని కొబ్బరికాయల మార్కెట్ స్థలాన్ని కూడా మార్కెటింగ్‌శాఖ అధికారులు పరిశీలించారు. రైతు బజారు ఏర్పాటుకు జీవీఎంసీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. అయితే కొబ్బరికాయల మార్కెట్ రైతులు ఈ స్థలంలో రైతు బజారు ఏర్పాటు చేయడానికి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేయడంతో ఈ ప్రతిపాదన నిలిచిపోయింది. రైతు బజారు ఏర్పాటుకు స్థలం ఎంపిక కొద్ది రోజుల్లోనే ఒక కొలిక్కి వస్తుందని అప్పట్లో అధికారులు పేర్కొన్నారు. కానీ ఇంతవరకు కొలిక్కి రాలేదు. అయితే ప్రస్తుతం కూరగాయల మార్కెట్ ఇరుకుగా ఉండడంతో కొనుగోలుదారులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు గాంధీ మార్కెట్ రోడ్డులో రైతులు, చిల్లర వర్తకులు వ్యాపారాలు సాగిస్తుండడం వల్ల రాకపోకలు సాగించడానికి కూడా ఇబ్బందులు పడుతున్నామని పలువురు వాపోతున్నారు. రైతు బజార్ ఏర్పాటు విషయమై మార్కెటింగ్‌శాఖ ఏడీ రవికిరణ్‌ను వివరణ కోరగా రైతు బజారు ఏర్పాటుకు అనువైన స్థలాలు లభించలేదన్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో మార్కెట్‌యార్డు ఆవరణలో రైతు బజారు ఏర్పాటు చేయాలని సూచించారని చెప్పారు. దీంతో రైతు బజారు ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు.

రైల్వే స్టేషన్ వద్ద వాహనాలు తనిఖీ



వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

అనకాపల్లి టౌన్, మార్చి 30: స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డులో శనివారం పట్టణ పోలీసులు వాహనాల తనిఖీ ముమ్మరం చేశారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పార్టీల నాయకులు డబ్బు, నగలు, బహుమతులు తీసుకువెళ్లే అవకాశాలు ఉన్నందున జిల్లా ఎస్పీ కేవీ మురళీకృష్ణ ఆదేశాల మేరకు ముమ్మరంగా తనిఖీలు చేశారు. రింగురోడ్డులో వెళ్లే ప్రతి వాహనాన్ని హెడ్‌కానిస్టేబుల్ అప్పారావు తన సిబ్బందితో తనిఖీ నిర్వహించారు.

ఉత్తరాంధ్రకు బీజేపీ అన్యాయం : సీపీఎం

అనకాపల్లి టౌన్, మార్చి 30 : ఉత్తరాంధ్రకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని సీపీఎం మండల కమిటీ పేర్కొంది. శనివారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో సీపీఎం మండల అధ్యక్షుడు గంటా శ్రీరామ్ మాట్లాడుతూ ఎంతో మంది ప్రాణత్యాగాలతో నిర్మించిన స్టీల్‌ప్లాంట్‌ను అమ్మాలని ప్రయత్నిస్తూ ఈ ప్రాంతానికి బీజేపీ తీవ్ర అన్యాయం చేసిందన్నారు. వెనుకబడిన ఉత్తరాంధ్రకు నిధులు నిలుపుదల చేసిందన్నారు. సమావేశంలో కాళ్ల తేలయ్యబాబు, బి. ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

ఎండకు జనం విలవిల

సబ్బవరం, మార్చి 30: భానుడు ప్రతాపానికి జనం విలవిలలాడుతున్నరు. రెండు రోజులుగా ఎండ తీవ్రత పెరిగి వడగాడ్పులు వీస్తుండడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఈ ఏడాది మార్చిలోనే సూర్యతాపం ఇలా ఉంటే రానున్న రెండు నెలలు పరిస్థితి ఇంకెంత దారుణంగా ఉంటుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. శుక్ర, శనివారాల్లో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ ఎండ తీవ్రత అధికంగా ఉండడంతో చంటి పిల్లలు, వృద్ధులు ఉక్కిపోతకు ఉక్కిరిబిక్కిరయ్యారు.

సీఎం రమేశ్ వ్యాఖ్యలు హాస్యాస్పదం : లోకనాథం

అనకాపల్లి టౌన్, మార్చి 30 : విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ కానివ్వమని, పరిశ్రమకు సొంత గనులు, నిధులు మంజూరు చేయించి ఆధునీకరించి ఉపాధి కల్పిస్తామని బీజేపీ అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సీఎం రమేశ్ చెప్పడం హాస్యాస్పదంగా ఉందని సీపీఎం జిల్లా కార్యదర్శి లోకనాథం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరిస్తామని కేంద్ర ప్రభుత్వం చెబుతుంటే దానిని ఆపడంలో మీ పాత్రమేమిటని ప్రశ్నించారు. ఈ పదేళ్లలో అధికారంలో ఉండి ప్లాంట్ పరిరక్షణకు, సొంత గనులు కేటాయించడానికి, వర్కింగ్ క్యాపిటల్ ఇప్పించడంలో ఎందుకు కృషి చేయలేదన్నారు.

10 మద్యం క్వార్టర్ బాటిళ్లు స్వాధీనం

కశింకోట, మార్చి 30 : మండలంలోని జోగారావుపేట వద్ద మద్యం తరలిస్తున్న జోగా అప్పలకొండను అరెస్టు చేసినట్టు హెడ్‌కానిస్టేబుల్ సూర్యారావు తెలిపారు. శనివారం గ్రామంలో తనిఖీలు నిర్వహిస్తుండగా గోనె సంచిలో 10 మద్యం క్వార్టర్ బాటిళ్లు తీసుకొని వెళ్తుండగా అరెస్టు చేశామని చెప్పారు.

ఒడిశా మద్యం స్వాధీనం

అనకాపల్లి టౌన్, మార్చి 30: స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఇద్దరి వ్యక్తుల నుంచి ఒడిశా మద్యం శనివారం స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్టు పట్టణ హెడ్‌కానిస్టేబుల్ బి. రామకృష్ణ తెలిపారు. ఒడిశా రాష్ట్రం కటక్‌కు చెందిన బుంగ మధు, కె. ప్రసాద్‌లు కొత్తపల్లిబుచ్చెయ్యపేటలోని స్నేహితుడి వివాహానికి వెళ్లేందుకు అనకాపల్లి వచ్చారన్నారు. వీరిపై అనుమానం వచ్చి బ్యాగ్ తనిఖీ చేయగా ఒడిశా రాష్ట్రానికి చెందిన మూడు మద్యం ఫుల్‌బాటిళ్లు, రెండు బ్రీజర్లు బయటపడ్డాయని, వాటిని స్వాధీనం చేసుకుని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్టు ఆయన తెలిపారు.

ఏడు డిఫెన్స్ మద్యం బాటిళ్లు స్వాధీనం

పరవాడ, మార్చి 30 : మండల కేంద్రానికి చెందిన పెద్దింటి సునీల్ శనివారం ఏడు డిఫెన్స్ మద్యం ఫుల్ బాటిళ్లను కొనుగోలు చేసి తీసుకువెళుతుండగా పట్టుకున్నట్టు పరవాడ సీఐ బాలసూర్యారావు తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

10 మద్యం బాటిళ్లు పట్టివేత

పరవాడ, మార్చి 30 : మండలంలోని ఫార్మాసిటీ కాలనీకి చెందిన మోపాడ శీనుబాబు శనివారం రాత్రి ప్రభుత్వ మద్యం దుకాణం నుంచి పది క్వార్టర్ మద్యం సీసాలను కొనుగోలు చేసి తీసుకు వెళుతుండగా పట్టుకున్నట్టు పరవాడ సీఐ బాలసూర్యారావు తెలిపారు. శీనుబాబుపై కేసు నమోదు చేసినట్టు ఆయన తెలిపారు.

ప్రచారం ప్రారంభించిన బూడి

అనకాపల్లి టౌన్, మార్చి 30 : వైసీపీ అనకాపల్లి ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు, అసెంబ్లీ అభ్యర్థి మలసాల భరత్‌కుమార్‌తో కలిసి శనివారం పట్టణంలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. స్థానిక సత్తెమ్మతల్లి ముఖద్వారం నుంచి 81వ వార్డులోని గవరపాలెంలోని పలు ప్రాంతాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అనంతరం నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ ప్రచారంలో ఎంపీ డాక్టర్ బీవీ సత్యవతి, వార్డు కార్పొరేటర్ పీలా లక్ష్మీసౌజన్య, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ఆశ కార్యకర్తను ప్రభుత్వం ఆదుకోవాలి

▸ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



ఆశ కార్యకర్త కుటుంబానికి ఆర్థికసాయం అందిస్తున్న దృశ్యం

అనకాపల్లి టౌన్, మార్చి 30 : తుమ్మపాల పీహెచ్‌సీ పరిధిలోని మార్టూరు ఆశ కార్యకర్త డి.వెంకటలక్ష్మి వైద్యానికి ప్రభుత్వం సాయమందించాలని ఆశ వర్కర్లు కోరారు. తీవ్ర అనారోగ్యంతో విశాఖ ఆయుష్మాన్ ఆస్పత్రి ఐసీయూలో చికిత్స పొందుతున్న వెంకటలక్ష్మి కుటుంబానికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆశ వర్కర్స్ యూనియన్, సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశ కార్యకర్తలు శనివారం రూ.92 వేలు ఆర్థికసాయాన్ని ఆమె కుమారుడు శరత్‌చంద్‌కు అందజేశారు. ఆర్థిక స్తోమత లేని వెంకటలక్ష్మి వైద్యానికి అయ్యే ఖర్చును ప్రభుత్వం ఇవ్వాలని సీఐటీయూ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వి. సత్యవతి, జిల్లా ప్రధానకార్యదర్శి ఇ.పార్వతి, కమిటీ సభ్యులు, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆర్. శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్ ప్రారంభం

ఎస్ రాయవరం, మార్చి 30: మండలంలోని పెదగుమ్ములూరు జడ్పీ హైస్కూల్‌లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం పీఆర్‌టీయూ ఏర్పాటుచేసిన ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్‌ను శనివారం ఆ యూనియన్ జిల్లా అధ్యక్షుడు డి. గోపీనాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. పీఆర్‌టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు భద్రరావు, శ్రీనివాస్ మాట్లాడుతూ ఉచిత పాలిసెట్ కోచింగ్‌ను వచ్చే నెల 26వ తేదీ వరకు ఇస్తామన్నారు. పీఆర్‌టీయూ మండల సమన్వయకర్త సత్యనారాయణ పాల్గొన్నారు.

డీఎల్‌పురంలో రామాలయం ప్రారంభం

నక్కపల్లి, మార్చి 30: మండలంలోని డీఎల్‌పురంలో కొత్తగా నిర్మించిన రామాలయాన్ని శనివారం ప్రారంభించారు. వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య కలశ ప్రతిష్ఠ, ఆలయ ప్రారంభం, సీతారామ,లక్ష్మణ ఆంజనేయస్వామి విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత, ఎమ్మెల్యే కంబాల జోగులు ఆలయాన్ని దర్శించుకున్నారు. ఇందులో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

CHANGE OF NAME
I, KENGUA SANTOSH KUMAR, S/o. K. Trinath, Hindu, aged 35 years Elaganapadu Road, DP Camp, Therubali (Steasanguda), Rayagada, Odisha-765018. In my Passport bearing No. K5528073 wrongly entered my surname as KENGUVA SANTOSH KUMAR istead of KENGUA SANTOSH KUMAR. Henceforth I am being called as KENGUA SANTOSH KUMAR (New Name) for all purposes.

స్వయం ప్రతిపత్తి సంస్థల నిర్వీర్యంతో సమాజానికి హానికరం : జేవీఎస్

తుమ్మపాల, మార్చి 30 : స్వయంప్రతిపత్తి సంస్థల నిర్వీర్యంతో ప్రజాస్వామ్యానికి హాని వాటిల్లుతుందని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణమూర్తి ఆవేదన వ్యక్తంచేశారు. శనివారం సీపీఐ కార్యాలయంలో నాయకులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ ప్రభుత్వం స్వయం ప్రతిపత్తి సంస్థలను నిర్వీర్యం చేస్తుందని ఆరోపించారు. పదేళ్ల మోదీ పాలనలో అధికార పార్టీ నాయకులపై ఈడీ, సీబీఐ దాడులు జరగలేదన్నారు. కేవలం విపక్షాల నాయకుల వ్యాపార లావాదేవీలు చేస్తున్న యాజమాన్యాలను బ్లాక్ మెయిల్ చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు బాలేపల్లి వెంకటరమణ, రాజాన దొరబాబు, ఎం. రామునాయుడు, రెడ్డిపల్లి అప్పలరాజు, గురుబాబు, సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నేడు కూడా విద్యుత్ బిల్లుల వసూలు

పాయకరావుపేట/ఎలమంచిలి, మార్చి 30 : ఆర్థిక సంవత్సరం చివరిరోజు ఆదివారం కూడా విద్యుత్ బిల్లులు వసూలు చేసే కేంద్రాలు యథావిధిగా పనిచేస్తాయని ఈపీడీసీఎల్ అనకాపల్లి డివిజన్ ఈఈ కె.రాజశేఖర్ తెలిపారు. విద్యుత్ బిల్లులు చెల్లించాల్సిన వినియోగదారులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

నర్సీపట్నం
నియోజకవర్గం

సమ సమాజ భావన విద్యార్థుల్లో అలవడాలి


విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేస్తున్న డిప్యూటీ డీఈవో అప్పారావు

నర్సీపట్నం, మార్చి 30 : సమ సమాజ భావన విద్యార్థి దశ నుంచే విద్యార్థుల్లో అలవడాలని డిప్యూటీ డీఈవో అప్పారావు అన్నారు. శనివారం వెంకునాయుడుపేటలోని ఎంపీపీ స్కూల్‌ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యం పరీక్షించారు. అనంతరం పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం రుచి చూశారు. అనంతరం ఆయన మాట్లాడుతు విద్యాబుద్ధులతోపాటు మంచి సంస్కారం, నైతిక విలువలు నేర్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీజీ నాథ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లింగంపేటలో గరగల ఊరేగింపు


నూకాలమ్మ గరగలకు పూజలు చేస్తున్న దృశ్యం

గొలుగొండ, మార్చి 30: మండలంలోని లింగంపేట నూకాలమ్మ అమ్మవారి కొత్తఅమావాస్య పండగ సందర్భంగా పలు గ్రామాల్లో శనివారం గరగల ఊరేగింపు నిర్వహించారు. మండలంలోని లింగంపేట, కొత్తమల్లంపేట, గొలుగొండ, జోగంపేట గ్రామాల్లో అమ్మవారి గరగలను ఊరేగించారు. ఆయా గ్రామాల ప్రజలు గరగలకు హారతులు పట్టారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వైసీపీ అరాచక పాలనకు చరమగీతం పాడాలి

» టీడీపీ నర్సీపట్నం అభ్యర్థి అయ్యన్నపాత్రుడు


సమావేశంలో మాట్లాడుతున్న అయ్యన్నపాత్రుడు

మాకవరపాలెం, మార్చి 30: రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ అరాచక పాలనకు చరమగీతం పలకాలని టీడీపీ నర్సీపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నాను. శనివారం బయ్యవరంలో ఎన్నికల శంఖరావాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు దృష్ట్యా మూడు పార్టీల పొత్తుకు ప్రాధాన్యం ఇచ్చినట్టు తెలిపారు. కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి గెలుపునకు కృషి చేయాలన్నారు. దివాలా తీసిన రాష్ట్రాన్ని ఆర్థికంగా బలోపేతంగా చేసేందుకు మూడు చేతులు కలిసి పనిచేయాలన్నారు. అధికారం వస్తే అన్న క్యాంటీన్లు పునరుద్ధరించనన్నట్టు తెలిపారు. వైసీపీ ప్రభుత్వం హయాంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదన్నారు. రైల్వే జోన్ తెస్తానని ప్రజలను మోసం చేశారన్నారు. అలాగే ప్రత్యేక హోదా, రాజధాని లేకుండా చేశాడని విమర్శించారు. వైసీపీ నాయకులు గ్రామాల్లో ఇసుక దందాలు చేస్తున్నారన్నారు. మద్యపాన నిషేధం అంటూ గ్రామాల్లో సారాని ఏరులై పారిస్తున్నారని ఎద్దేవా చేశారు. టీడీపీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు ఆర్‌వై పాత్రుడు,జనసేన నాయకుడు సూర్యచంద్ర, బీజేపీ మండల అధ్యక్షుడు మర్రినాయుడు,శెట్టి పాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు, బయ్యవరం సర్పంచ్ లాలం రమణ, టీడీపీ నాయకులు రుత్తల శేషుకుమార్, చిరంజీవి, స్వామి బీజేపీ నాయకుడు రాంబాబు పాల్గొన్నారు.

రెండు మండలాల్లో కేంద్ర బలగాలు కవాతు



నాతవరంలో పోలీసులు, కేంద్ర బలగాలు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న దృశ్యం

నాతవరం, మార్చి 30 : వచ్చే సార్వత్రిక ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని కోరుతూ నాతవరం, శృంగవరం, తదితర గ్రామాలలో కేంద్ర బలగాలు శనివారం కవాతు నిర్వహించాయి. నర్సీపట్నం సీఐ బి.హరి, నాతవరం ఎస్‌ఐ ఎం.రామారావు ఆధ్వర్యంలో 80 మంది సీఆర్‌పీఎఫ్ బలగాలు ఫ్లాగ్‌మార్చ్‌లో పాల్గొన్నాయి. ఈ సందర్భంగా ఎస్‌ఐ రామారావు మాట్లాడుతూ ఎన్నికలలో ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును ఉపయోగించుకోవాలన్నారు.

గొలుగొండలో.. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పలు గ్రామాల్లో కేంద్ర బలగాలు శనివారం కవాతు నిర్వహించాయి. మండలంలోని కొత్తఎల్లవరం, గొలుగొండ, చీడిగుమ్మల, జోగంపేట, గొలుగొండ, కొత్తమల్లంపేట, సాలికమల్లవరం గ్రామాల్లో కవాతు నిర్వహించారు. ఓటర్లు తమఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని ప్రచారం సాగించారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం రూరల్ సీఐ హరి, గొలుగొండ ఎస్‌ఐ కృష్ణారావు, ప్రత్యేక పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

ఐపీఎల్ సమరం

... 5వ పేజీ తరువాయి

కీపింగ్‌కు మాత్రమే పరిమితమయ్యాడు. రాయల్ చాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన తొలి మ్యాచ్‌లో, గుజరాత్ టైటాన్స్‌లో జరిగిన రెండో మ్యాచ్‌లో కూడా ధోనీ బ్యాటింగ్ చేయలేదు. దీంతో ఆదివారం ఇక్కడ ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగే మ్యాచ్‌లో ధోనీ బ్యాటింగ్ చేస్తే చూడాలని అభిమానులు ఉవ్విళ్లూరుతున్నారు.

ఇప్పటికే అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పిన టీమిండియా మాజీ సారథి మహేంద్రసింగ్ ధోనీ దాదాపు ఐదేళ్ల తర్వాత విశాఖలో ఆడనుండడం, రానున్న ఐపీఎల్ సీజన్‌లో ఆడే అవకాశాలు తక్కువగా ఉండడం, ఐపీఎల్‌లో చెన్నై సూపర్‌కింగ్స్ బలమైన జట్టు కావడం వంటి అనేక కారణాలు ఈ మ్యాచ్‌పై క్రేజ్‌ను పెంచాయి. దీంతో టికెట్లు హాట్‌కేకుల్లా అమ్ముడుపోయాయి. ఆన్‌లైన్‌లో టికెట్లు లభించని క్రీడాభిమానులు కాంప్లిమెంటరీ పాస్‌ల కోసం యత్నిస్తున్నారు.

పిచ్‌పై అంచనాలు....

ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలోని పిచ్ (వికెట్)పై 200కు పైగా స్కోరు వచ్చే అవకాశాలున్నాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. అలాగే టాస్ కూడా కీలకం అవుతుందని భావిస్తున్నారు.

బార్ కోడ్ ఎంట్రీ

ప్రవేశ ద్వారాల వద్ద వైఫైతో కూడా స్కానర్ బోర్డులను ఏర్పాటుచేశారు. ప్రేక్షకులు టికెట్‌పై ఉన్న బార్ కోడ్‌ను స్కాన్ చేసి లోపలకు ప్రవేశించాల్సి ఉంటుంది. తోపులాట లేకుండా ఉండేందుకు మ్యాచ్ మొదలు కావడానికి రెండు గంటల ముందు నుంచి లోపలకు పంపించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

భారీ బందోబస్తు

మ్యాచ్ నేపథ్యంలో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. మరోవైపు ఢిల్లీ క్యాపిటల్స్ యాజమాన్యం ప్రైవేటు సెక్యూరిటీని నియమించుకుంది. ప్రైవేటు సిబ్బందిని పూర్తిస్థాయిలో స్టేడియం లోపల వినియోగించనున్నారు. మ్యాచ్‌కు విపరీతమైన క్రేజ్ రావడంతో స్టేడియం బయట భారీసంఖ్యలో అభిమానులు గుమిగూడే అవకాశాలున్న నేపథ్యంలో పోలీసు సిబ్బంది ప్రత్యేక భద్రత చర్యలు చేపట్టనున్నారు.

ఇరు జట్లు సాధన

శనివారం ఇరుజట్ల ఆటగాళ్లు సాధన చేశారు. సాయంత్రం 4.30 గంటల ప్రాంతంలో చెన్నై సూపర్‌కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ ఆటగాళ్లు స్టేడియానికి చేరుకుని బ్యాటింగ్, బౌలింగ్ ప్రాక్టీసు చేశారు.

రైతు బజారు ఏర్పాటయ్యేనా?

... 5వ పేజీ తరువాయి

స్థలం, ఎన్టీఆర్ మార్కెట్ యార్డులో ఖాళీ ప్రదేశాన్ని అప్పటి అధికారులు పరిశీలించారు. దీనిపై ఒక నిర్ణయం తీసుకునేలోగా ఎన్నికలు రావడం, వైసీపీ అధికారంలోకి రావడంతో ఈ ప్రక్రియకు బ్రేక్ పడింది. అయితే 2020 మార్చి ఐదో తేదీన అనకాపల్లికి రైతు బజారు మంజూరు చేస్తూ రాష్ట్ర మార్కెటింగ్ శాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. కానీ ఈ విషయాన్ని జిల్లాల పునర్విభజన జరిగే వరకు మార్కెటింగ్‌శాఖ అధికారులు బయటపెట్టలేదు. ఈ నేపథ్యంలో గత ఏడాది జూన్‌లో మార్కెటింగ్ శాఖ ఏడీగా వచ్చిన రవికిరణ్ అనకాపల్లిలో రైతుబజార్ ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించాలని కలెక్టర్‌కు లేఖ రాశారు. దీనిని పరిశీలించిన కలెక్టర్ పట్టణంలో ఖాళీగా ఉన్న స్థలాలను పరిశీలించి నివేదిక అందజేయాలని ఆర్డీవోను ఆదేశించారు. ఆర్డీవో, మార్కెటింగ్ శాఖ అధికారులు కలిసి గాంధీ మార్కెట్ వద్ద నిరుపయోగంగా ఉన్న డీసీఎంఎస్ స్థలాన్ని, జీవీఎంసీ కార్యాలయం పక్కన వాహనాలను పార్కింగ్ చేసే స్థలాన్ని పరిశీలించారు. వీటిలో గాంధీమార్కెట్ వద్ద డీసీఎంఎస్ స్థలం అన్నివిధాలా అనుకూలంగా ఉంటుందని నిర్ణయించారు. ఈ స్థలాన్ని రైతు బజారుకు కేటాయించాలని డీసీఎంఎస్ పాలకవర్గాన్ని, అధికారులను కోరారు. అయితే ఇక్కడ వాణిజ్య దుకాణ సముదాయాన్ని నిర్మించే ఆలోచన ఉన్నట్టు వారు తెలపడంతో ఆ స్థలం అందుబాటులోకి రాదని అధికారులు నిర్ణయించుకున్నారు. కాగా గాంధీమార్కెట్‌కు సమీపంలోని కొబ్బరికాయల మార్కెట్ స్థలాన్ని కూడా మార్కెటింగ్‌శాఖ అధికారులు పరిశీలించారు. రైతు బజారు ఏర్పాటుకు జీవీఎంసీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. అయితే కొబ్బరికాయల మార్కెట్ రైతులు ఈ స్థలంలో రైతు బజారు ఏర్పాటు చేయడానికి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేయడంతో ఈ ప్రతిపాదన నిలిచిపోయింది. రైతు బజారు ఏర్పాటుకు స్థలం ఎంపిక కొద్ది రోజుల్లోనే ఒక కొలిక్కి వస్తుందని అప్పట్లో అధికారులు పేర్కొన్నారు. కానీ ఇంతవరకు కొలిక్కి రాలేదు. అయితే ప్రస్తుతం కూరగాయల మార్కెట్ ఇరుకుగా ఉండడంతో కొనుగోలుదారులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. దీనికితోడు గాంధీ మార్కెట్ రోడ్డులో రైతులు, చిల్లర వర్తకులు వ్యాపారాలు సాగిస్తుండడం వల్ల రాకపోకలు సాగించడానికి కూడా ఇబ్బందులు పడుతున్నామని పలువురు వాపోతున్నారు. రైతు బజార్ ఏర్పాటు విషయమై మార్కెటింగ్‌శాఖ ఏడీ రవికిరణ్‌ను వివరణ కోరగా రైతు బజారు ఏర్పాటుకు అనువైన స్థలాలు లభించలేదన్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో మార్కెట్‌యార్డు ఆవరణలో రైతు బజారు ఏర్పాటు చేయాలని సూచించారని చెప్పారు. దీంతో రైతు బజారు ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు.

దివ్యాంగులు నిర్భయంగా ఓటు వేయాలి

మాకవరపాలెం, మార్చి 30: సార్వత్రిక ఎన్నికల్లో ఓటును నిర్భయంగా వేయాలని దివ్యాంగులకు తహసీల్దార్ మురళీమోహన్ సూచించారు. శనివారం తహసీల్దార్ కార్యాలయంలో దివ్యాంగులకు ఓటుహక్కుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల నుంచి ఓటు వేసేందుకు దివ్యాంగులకు వాహనాలను ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో డీటీ శంకరరావు, దివ్యాంగుల సంఘం మండల అధ్యక్షుడు సతీష్, ప్రతినిధులు గంగబాబు, రవి పాల్గొన్నారు.

రేపటి నుంచి పాలీసెట్‌కు శిక్షణ

నర్సీపట్నం, మార్చి 30 : ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశానికి నిర్వహించే పాలీసెట్‌కు హాజరయ్యే పదో తరగతి విద్యార్థుల కోసం ఏప్రిల్ 1 తేదీ నుంచి నర్సీపట్నం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ప్రిన్సిపాల్ రామచంద్రరావు తెలిపారు. వివరాలకు7993320634, 9494420962 నంబర్లను సంప్రదించాలన్నారు.

చోడవరం
నియోజకవర్గం

నేడూ విద్యుత్ బిల్లుల వసూలు

చోడవరం, మార్చి 30 : విద్యుత్ బిల్లుల వసూలు కేంద్రాలు ఆదివారం కూడా పని చేస్తాయని ఈపీడీసీఎల్ ఏడీ గౌరీశంకర్ తెలిపారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఆదివారం సెలవు అయిప్పటికీ వినియోగదారుల సౌకర్యార్థం కేంద్రాలు పని చేస్తాయని చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఓటుహక్కుపై అవగాహన

రోలుగుంట, మార్చి 30 : ఓటుహక్కును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్‌ఐ రామ్మూర్తి కోరారు. శనివారం ఆయన బుచ్చెంపేట గ్రామంలో ఓటుహక్కు వినియోగంపై ర్యాలీ నిర్వహించి, ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డబ్బు, మద్యం కోసం ఓటును అమ్ముకోవద్దని సూచించారు. 18 ఏళ్లు నిండిన వారంతా విధిగా ఓటుహక్కు వినియోగించుకోవాలన్నారు.

కేజీబీవీలో ప్రవేశాలకు దరఖాస్తులు

రోలుగుంట, మార్చి 30 : మండల కేంద్రంలోని కేజీబీవీలో 6వ తరగతి, ఇంటర్‌లో ప్రవేశాలకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఎస్‌ఓ తులసీ కోరారు. శనివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు తెలిపారు. అనాథలు, బడి బయట ఉన్న వారు, బడి మధ్యలో మానేసిన వారు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న బాలికలు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇంటర్‌లో ఎంపీహెచ్‌డబ్ల్యూ కోర్సు అందుబాటులో ఉందని చెప్పారు.

చిన అప్పన్నపాలెంలో అగ్ని ప్రమాదం

- మూడు పశువులు సజీవ దహనం


అగ్ని ప్రమాదంలో దగ్ధమైన పశువులు

బుచ్చెయ్యపేట, మార్చి 30 : చిన అప్పన్నపాలెంలో శనివారం జరిగిన అగ్ని ప్రమాదంలో రెండు పాడి పశువులు, పెయ్యి మృతి చెందగా, ఒక పశువుకి పాక్షికంగా గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో సుమారు రూ. 3 లక్షల వరకూ ఆస్తి నష్టం సంభవించింది. గ్రామానికి చెందిన దొండా గణేష్ ఉదయం తన నాలుగు పశువులను మేత కోసం పొలానికి తోలుకెళ్లాడు. మధ్యాహ్నం ఎండ ఎక్కువగా ఉండడంతో పశువులను పాకలో కట్టేసి ఇంటికెళ్లాడు. ఈ సమయంలో పాక సమీపంలో నరికేసిన సరుగుడు చెత్తకు నిప్పు అంటుకోవడంతో మంటలు వ్యాపించి పాక కాలిపోయింది. దీంతో పాకలో ఉన్న మూడు పశువులు అగ్నికి ఆహుతయ్యాయి. కళ్లముందే మూడు పశువులు సజీవ దహనం కావడంతో రైతు గణేష్, అతని కుటుంబ సభ్యులు భోరున విలపించారు. కాగా పాకలో ఉన్న మరో పశువు కట్టిన తాడు తెగిపోవడంతో పాక్షిక గాయాలతో బయట పడడంతో బతికింది. చోడవరం, రావికమతం అగ్నిమాపక కేంద్రాల సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు. ప్రమాదం విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రాజు, నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జి బత్తుల తాతయ్యబాబు, వడ్డాది పీఏసీఎస్ చైర్మన్ కోవెల ఈశ్వరరావు బాధితుడ్ని పరామర్శించారు. గణేష్ కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయాలని కోరారు.

బాధిత రైతును ఆదుకుంటాం

బాధిత రైతును ఆదుకుంటామని విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ తెలిపారు. ఆయన రైతు కుటుంబాన్ని పరామర్శించి, ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతు గణేష్‌కు తక్షణ సాయంగా రూ. 10 వేల అందించారు. ప్రమాదంలో చనిపోయిన రెండు పాడి పశువులతో పాటు గాయపడిన పశువుకి బీమాతో పాటు పశువుల రేకుల షెడ్ మంజూరు చేస్తామని చెప్పారు.


చోడవరంలోని నౌడువీధిలో ప్రచారం చేస్తున్న టీడీపీ అభ్యర్థి రాజు


కె.కోటపాడు: సింగన్నదొరపాలెంలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న పైలా ప్రసాదరావు

జోరుగా టీడీపీ అభ్యర్థుల ఎన్నికల ప్రచారం

కె.కోటపాడు, మార్చి 30 : చోడవరం, మాడుగుల నియోజకవర్గాల్లో టీడీపీ అభ్యర్థులు జోరుగా ప్రచారం చేస్తున్నారు. మాడుగుల టీడీపీ అభ్యర్థి పైలా ప్రసాదరావు శనివారం సింగన్నదొరపాలెంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. అనంతరం పైలా మాట్లాడుతూ రాష్ట్రానికి చంద్రబాబు సీఎం అయితేనే యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని చెప్పారు. టీడీపీతోనే నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమని, ఒక్కసారి తనకు అవకాశం ఇస్తే ప్రగతిబాట పట్టిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు రొంగలి మహేష్, సర్పంచ్ వెలగల పైడంనాయుడు, వెలగల శ్రీను, పిల్లల రమణ, జాగరపు అప్పలనాయుడు, కర్రి నాగేశ్వరరావు, కర్రి శ్రీను, వాసిరెడ్డి నాగేశ్వరరావు, లక్ష్మణరావు, క్లస్టర్ ఇన్‌చార్జి లెక్కల మల్లేశ్వరరావు, మాజీ ఎంపీపీ సబ్బవరపు రామునాయుడు, ఎ. కోడూరు సర్పంచ్ బొడ్డు అక్కునాయుడు, లెక్కల అవతారం, బండారు నరసింహనాయుడు, వెన్నెల అప్పారావు పాల్గొన్నారు.

టీడీపీలో పలువురి చేరిక

మండలంలోని గొండుపాలెంలో పైలా ప్రసాదరావు సమక్షంలో వైసీపీకి చెందిన సర్పంచ్ బండారు లక్ష్మణరావు, ఏడుగురు వార్డు సభ్యులు, మాజీ వైస్ సర్పంచ్‌తో పాటు మరో ఏడుగురు కార్యకర్తలు టీడీపీలో చేరారు. వారికి పైలా కండువాలు వేసి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రొంగలి మహేష్, లెక్కల మల్లేశ్వరరావు, సబ్బవరపు రామునాయుడు,సర్పంచ్ బండారు లక్ష్మణరావు, బండారు వెంకన్నపాత్రుడు, (చిన్నదొర), మాడుగుల నియోజకవర్గం బీజేపీ అధ్యక్షుడు మేడపురెడ్డి శ్రీనివాసరావు, కోటాన ఈశ్వరరావు, కె.కోటపాడు జనసేన అధ్యక్షుడు బాలిబోయిన సంతోష్, లెక్కల అవతారమూర్తి, బండారు ముత్యాలపాత్రుడు, బూత్ ఏజెంట్ నాగిరెడ్డి, అన్నంనాయుడు, జాగరపు దేముడునాయుడు, తదితరులు పాల్గొన్నారు.

చోడవరం అభివృద్ధికి కృషి చేస్తా : రాజు

చోడవరం : పంచాయతీ సర్పంచ్‌గా రాజకీయ ప్రస్థానంతో మొదలైన తన జీవితం చోడవరం అభివృద్ధికి కట్టుబడి ఉందని టీడీపీ అభ్యర్థి కేఎస్ఎన్ఎస్ రాజు అన్నారు. శనివారం ఆయన పట్టణంలోని నౌడువీధి, తదితర ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంలోని సమస్యల పరిష్కారం మీద తనకు ఉన్న శ్రద్ధ బాధ్యత మరెవరికీ ఉండబోదన్నారు. ఈ కార్యక్రమంలో గూనూరు మల్లునాయుడు, పెదబాబు, జనసేన నాయకులు సిరిపురపు రమేష్, గూనూరు మూలినాయుడు, దొమ్మేసి గిరి, దేవరపల్లి వెంకట అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.


పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న కోటేశ్వరరావు

బుచ్చెయ్యపేటలో టీడీపీ కార్యాలయం ప్రారంభం

బుచ్చెయ్యపేట, మార్చి 30 : బుచ్చెయ్యపేటలో తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయాన్ని ఆ పార్టీ మండల అధ్యక్షుడు గోకివాడ కోటేశ్వరరావు శనివారం ప్రారంభించారు. చోడవరం నియోజకవర్గం ఇన్ చార్జి బత్తుల తాతయ్యబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు శిరిగిరిశెట్టి శ్రీరామ్మూర్తి, సీనియర్ నాయకులు డొంకిన అప్పలనాయుడు, ఎంపీపీ సత్యనారాయణ, వియ్యపు అప్పారావు, డొంకిన చిరంజీవి, సాయం శేషు పాల్గొన్నారు.

చోడవరంలో క్రైస్తవుల శాంతి ర్యాలీ



పట్టణంలో శాంతి ర్యాలీ నిర్వహిస్తున్న క్రైస్తవులు

చోడవరం, మార్చి 30 : పట్టణంలో మండల పాస్టర్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం శాంతి ర్యాలీ నిర్వహించారు. శాంతిని కోరుతూ నిర్వహించిన ఈ ర్యాలీలో బిషప్ అనంతకుమార్, పాస్టర్లు, క్రైస్తవులు పాల్గొన్నారు.

కొత్తకోటలో చలివేంద్రం ఏర్పాటు

రావికమతం, మార్చి 30 : కొత్తకోట మెయిన్ రోడ్డు సాయిబాబా ఆలయ ఆవరణలో గ్రామ సర్పంచ్ కోన లోవరాజు శనివారం చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి నేపథ్యంలో పాదచారులు, వాహనదారుల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు పూడి దేవా, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

వైసీపీ నుంచి టీడీపీలో చేరిక


కాసులమ్మకి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న తాతయ్యబాబు


వెంకటరావుకి కండువా వేస్తున్న రమేశ్

బుచ్చెయ్యపేట/చీడికాడ, మార్చి 30 : ఎల్. సింగవరంలో వైసీపీ నుంచి టీడీపీలో పలువురు చేరారు. మాజీ సర్పంచ్ కరణం కాసులమ్మ, త్రినాథ్‌తో పాటు 20 కుటుంబాలకు చెందిన 50 మంది పార్టీలో చేరారు. వారికి చోడవరం నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జి బత్తుల తాతయ్యబాబు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు గోకివాడ కోటేశ్వరరావు, అప్పలనాయుడు, సాయం శేషు, యల్లపు గంగరాజు, సాం బమూర్తి పాల్గొన్నారు. అలాగే ప్రముఖ న్యాయవాది చీడికాడ గ్రామానికి చెందిన యర్రా వెంకటరావు విశాఖపట్నంలో బీజేపీలో చేరారు. ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ ఆయనకు కండువా కప్పి ఆహ్వానించారు.

ఉపాధి వేతనదారుల ధర్నా

రావికమతం, మార్చి 30 : ఉపాధి వేతనదారుల కూలి కేంద్ర ప్రభుత్వం కేవలం రూ.27 రూపాయలు మాత్రమే పెంచడం అన్యాయమని గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు కె. గోవిందరావు విమర్శించారు. శనివారం ఆయన చీమలపాడు పంచాయతీ శివారు అజయ్‌పురం, రాయిపాడు గ్రామాల ఆదివాసీ ఉపాధి కూలీలతో కలిసి ఆయా గ్రామాల్లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో నిత్యవసర సరకుల ధరలు ఆకాశాన్ని అంటే విధంగా ఉన్నాయన్నారు. పెంచిన ధరలకు అనుగుణంగా వేతనదారులకు కనీసం రూ. 600 చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ ప్రతిపాదనను పట్టించుకోని ప్రధాని మోదీ గతంలో ఇస్తున్న రూ. 273 కు నామమాత్రంగా రూ. 27 కలిపి రోజు కూలీ రూ. 300 ఇస్తామని ప్రకటించడం అన్యాయమన్నారు. వ్యవసాయ వేతన చట్ట ప్రకారం రోజు కూలీకి రూ.400 చెల్లించాల్సి ఉందన్నారు. ఈ విష యమై కేంద్రం పునరాలోచన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు పాంగి చంద్రయ్య పాల్గొన్నారు.

వాసవీమాత ఆలయానికి రూ. 20 వేలు విరాళం

దేవరాపల్లి, మార్చి 30 : మండలం లోని ముషిడిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన వాసవీ కన్యకా పరమేశ్వరి ఆల యాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామా నాయుడు అమ్మవారిని దర్శించుకొని రూ. 20 వేలు విరాళంగా అందించారు. ఈ కార్య క్రమంలో మాజీ సర్పంచులు సోమిరెడ్డి గోవింద, ఆర్. సాంబమూర్తి, ఆనందపురం సూర్యనారాయణ, సిరికి రమణ, గంధం జగన్, తదితరులు పాల్గొన్నారు.

కుల వివక్షకు అందరూ దూరంగా ఉండాలి

చీడికాడ, మార్చి 30 : గ్రామాల్లో కుల వివక్షకు అందరూ దూరంగా ఉండాలని మండల పరిషత్ పర్యవేక్షకుడు ఎం. కామేశ్వరరావు కోరారు. శనివారం దండిసురవరంలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ కృష్ణంరాజు, ఏఎస్‌ఐ నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, వీఆర్‌వో శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మాడుగుల
నియోజకవర్గం

80 లీటర్ల సారా పట్టివేత

దేవరాపల్లి, మార్చి 30 : దేవరాపల్లి సమీపంలో ఉన్న అనంతగిరి మండలం జీనబాడు గ్రామానికి చెందిన గాలి శ్రీనివాసులు, గుల్లేపల్లి రాంబాబు 80 లీటర్ల నాటుసారాతో పోలీసులకు పట్టుబడ్డారు.వారు దేవరాపల్లి సమీపంలో ఉన్న శారదా నది వద్ద సారా తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు.ఈమేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్‌ఐ డి. నాగేంద్ర తెలిపారు. రిమాండ్ నిమిత్తం చోడవరం కోర్టుకు తరలించామన్నారు. అలాగే రైవాడ జలాశయం సమీపంలో సారా తయారు చేస్తున్న స్థావరాలపై దాడి చేసి 15 డ్రమ్ములతో ఉన్న 3400 లీటర్ల బెల్లం పులుపును ధ్వంసం చేశారు.

ఏడు తులాల బంగారం అపహరణ

దేవరాపల్లి, మార్చి 30 : మండలంలోని ములకలాపల్లి గ్రామంలో మజ్జి వెంకటరమణ ఇంట్లో శుక్రవారం రాత్రి చోరీ జరిగింది. అతని బంధువులకు చెందిన ఏడుంపావు తులాల బంగారం దొంగ లించినట్టు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వెంకటరమణ కుమారుడు సతీష్‌కు ఈనెల 27న వివాహం జరగ్గా బంధువులంతా ఇంట్లో ఉండగా, ఎం.కోటపాడు గ్రామానికి చెందిన పిల్లా లక్ష్మికి చెందిన పుస్తెల తాడు, శతమానం, గొలుసు రాత్రి నిద్రిస్తున్న సమయంలో అపహరించారు. ఈమేరకు సతీష్ పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎస్‌ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మాడుగులలో చిల్లర దొంగతనాలు

మాడుగుల, మార్చి 30 : మాడుగులలో కొద్దిరోజులుగా చిల్లర దొంగతనాలు జోరుగా సాగుతున్నాయి. కన్యాక పరమేశ్వరి ఆలయ సమీపంలో రెండు రోజుల కిందట అర్ధరాత్రి సమయంలో కొంతమంది గుర్తు తెలియని యువకులు ద్విచక్ర వాహనాల పెట్రోల్ పైపులు కట్ చేసి పెట్రోల్ పట్టుకుపోయారు.ఈ సంఘటన ఆలయంలోని సీసీ కెమెరాకు చిక్కింది. అయితే చిమ్మచీకటి కావడంతో చోరీకి పాల్పడిన వారిని పోలీసులు గుర్తుపట్టలేకపోయారు. అలాగే శుక్ర, శనివారం మరి కొందరు ఆటోల్లో బ్యాటరీలు, టైర్లు ఇప్పి పట్టుకుపోయారు.

వలస కూలీలు కనిపించడం లేదని ఫిర్యాదు

దేవరాపల్లి, మార్చి 30 : మండలంలోని గిరిజన గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు కూలి పని కోసం వెళ్లి ఇప్పటికి 20 రోజులైనా ఇంటికి చేరలేదని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి. వెంకన్న తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలంలోని చింతలపూడి పంచాయతీ వీరభద్రునిపేటకు చెందిన తామర్ల కొండబాబు (20), గర్నింగి పంచాయతీ శివారు వేలం బయలుకు చెందిన యర్రబోయిన అప్పారావు (20) ఇరవై రోజుల క్రితం కూలి పనుల నిమిత్తం వలస వెళ్లారు. అనకాపల్లిలో ఒకరు, భీమవరంలో ఒకరు కనిపించడం లేదని, ఈమేరకు అనకాపల్లి, భీమవరం పోలీస్‌స్టేషన్‌లలో వారి తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారని ఆయన తెలిపారు

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చర్యలు

మాడుగుల, మార్చి 30 : బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చర్యలు తప్పవని ఎస్‌ఐ దామోదరనాయుడు హెచ్చరించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. బహిరంగ ప్రదేశాలైన పాఠశాల, కళాశాల ఆవరణాలతో పాటు బస్టాండ్ ఆవరణలో మద్యం సేవిస్తున్నట్టు ఫిర్యాదులు వస్తున్నాయని, కొన్నిచోట్ల యువత మద్యం తాగి పరిసర ప్రాంత ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న విషయం కూడా తన దృష్టికి వచ్చిందన్నారు.

మంచాల ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

చీడికాడ, మార్చి 30 : మంచాల ఆదర్శ పాఠశాలలో 6వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని పాఠశాల ప్రిన్సిపాల్ చెరకాపు వెంకటలక్ష్మి తెలిపారు. అర్హులైన వారు వచ్చే నెల 6లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.